ANDHRA JYOTI VIJAYAWADA. Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావు

Telephones : 74212, 74213

1-2-1981

సంపుటి 15
సంచిక 58

విజయవాడ, ఆగస్టు 28 1974 బుధవారం

4 పేజీలు
25 పైసలు

వింత శిశు జననం

నాసిక్ ఆగస్టు 27— ఇక్కడ సివిల్ ఆసుపత్రిలో నేడు ఒక స్త్రీకి వింత శిశువు జన్మించింది. మూడు తలలు నాల్గు చేతులు వున్నాయి. సుగబిడ్డగా పుట్టిన ఈ శిశువు సజీవంగానే వుంది. తలలలో ఒకటి మిగిలినవాటికంటె చిన్నదిగా వుంది.

మూడు భిన్న సంస్కృతుల చరిత్ర

న్యూఢిల్లీ ఆగస్టు 27— అసవ్ నగరిలో పురాతత్వ పరిశోధకులు నిర్వహించిన త్రవ్వకాల ఫలితంగా క్రీస్తుపూర్వం 2 100 వ సంవత్సరం నుంచి క్రీ. శ. రెండవ శతాబ్దివరకు వరుసగా వచ్చిన మూడు సాంస్కృతిక యుగాల చరిత్ర వెలుగులోకి వచ్చినట్లు భావిస్తున్నారు. ప్రాచీనమైన మొదటి రెండు సంస్కృతులు రాగి యుగానికి చెందినవి కాగలవని విశ్వసిస్తున్నారు. ఉజబెకి సమీపానగల కమాతా అనే ప్రదేశంనుంచి త్రవ్వకాలు సమీపాన రాగి యుగారంభాన్ని గురించి భావిస్తున్నాయి. ఈ ప్రాచీన ప్రదేశంలో ఇప్పటి స్థలం సాంస్కృతికంగా సంబంధాలు కలిగివున్నట్లు కూడా భావిస్తున్నారు.

ఉపరాష్ట్రపతిగా శ్రీ బి. డి. జట్టి ఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థికి 521, ప్రతిపక్షాల అభ్యర్థికి 141 ఓట్లు

న్యూఢిల్లీ ఆగస్టు 27—

భారత ఉప రాష్ట్రపతిగా శ్రీ బి డి జట్టి నేడు ఎన్నికై నారు.

శ్రీ జట్టికి 521 ఓటు. ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ ఎస్. ఇ. హోరాకు 141 ఓట్లు వచ్చాయి.

పార్లమెంటు ఉభయ సభలలో ఓటు చేసిన సభ్యులలో 78 7 శాతం ఓట్లు శ్రీ జట్టికి లభించాయి. శ్రీ హోరాకు అనుకూలంగా 21 3 శాతం ఓట్లు వచ్చాయి.

ఉప రాష్ట్రపతి ఎన్నిక రిటర్నింగ్ ఆఫీసర్ ఎన్నిక ఫలితాన్ని ప్రకటిస్తూ మొత్తం పది ఓట్లు చెల్లలేదని అందు వల్ల బాటిని తిరస్కరించటం జరిగిందని పేర్కొన్నారు. 40 మంది సభ్యులు ఓటింగ్‌కి దూరంగా వున్నారు.

పార్లమెంటు ఉభయ సభలలో మొత్తం సభ్యులు 767 మంది వున్నారు. ఈ సభ్యులందరు ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఓట్లు చేయడానికి ఎలక్టోరల్ కాలేజీలో ఓటర్లే.

కమ్యూనిస్టు పార్టీకి చెందిన 36 మంది. ముస్లింలీగ్ సభ్యులు ఎనిమిదిమంది తమ పార్టీ ఆదేశాల మేరకు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

పార్లమెంటు ఉభయ సభలలో మొత్తం ఎనిమిది—రాజ్యసభలో మూడు, లోకసభలో అయిదు ఖాళీలు వున్నాయి.

ఉదయం ది 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు జరిగింది. మొదటి మూడు గంటలు చాలా చురుకుగా సాగింది అన్నట్లే మొత్తం 563 మంది సభ్యులు ఓటు చేశారు.

చివరి రెండు గంటలలో 109 మంది ఓట్లు వేశారు.

ఓట్ల లెక్కింపు సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభమైంది. వలిత లెక్కింపు పూర్తి అయిన వెంటనే ప్రకటించారు.

తొలివారలు

న్యూఢిల్లీ ఆగస్టు 27— ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా నేడు జరిగిన పోలింగ్‌లో పోటీ మధ్యాహ్నం 1—30 గంటలకు దాదాపు 30 శాతం మంది ఓటు చేశారు.

ఉపరాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి డి జట్టి ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ ఎస్ ఇ హోరాల మధ్య ముఖాముఖి పోటీ జరుగుతున్నది.

పోలింగ్ ప్రారంభమైన మూడున్నర గంటలలో పార్లమెంటు సభ్యులలో దాదాపు 81 శాతం మంది ఓటు చేశారు.

ఓటు చేసినవారిలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విదేశీ పర్యటన కేంద్ర మంత్రులు ప్రతిపక్ష నాయకులు వున్నారు.

మొత్తం 759 మంది సభ్యులలో 669 మంది ఓటు చేశారు. వీరిలో 408 మంది కాంగ్రెసు సభ్యులు కూడా వున్నారు.

పార్లమెంటులో 36 మంది సభ్యులుగల కమ్యూనిస్టు పార్టీ ఎనిమిదిమంది సభ్యులు గల ముస్లింలీగ్ ఓటింగ్‌లో పాల్గొనవలదని తమ సభ్యులకు ఆదేశించారు.

పోలింగ్ ప్రారంభమైన మొదట కొద్ది నిమిషాలలో పోలింగ్ ఒక మోస్తరుగా జరిగింది.

మొదటి 30 నిమిషాలలో ఓటు చేసిన వారిలో కేంద్ర మంత్రులు శ్రీ జగజీవన్ రామ్ శ్రీ కొత్తపల్లి మధుసూదన శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ డి. పి. ధర్, శ్రీ డి కె బరువా ప్రభృతులు వున్నారు.

రాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిని బలపరచిన డి. ఎం. కె ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ హోరాను బలపరచాలని నిర్ణయించింది.

పార్లమెంటు ఉభయసభలలో మొత్తం సభ్యుల సంఖ్య 759 కాగా కాంగ్రెసుపార్టీ బలం 500.

పార్లమెంటు ఉభయసభలలో పార్టీల బలాబలాలు.

లోకసభ: కాంగ్రెసు 350, మార్క్సిస్టు పార్టీ 26 సి. పి. ఐ 24 జనసంఘ్ 20, డి ఎం కె 14, సంస్థా కాంగ్రెసు 12 యు ఐ పి. జ 14 స్వతంత్రపార్టీ 7, సోషలిస్టు 5, ఎ. డి. ఎం. కె అయిదు, ఆర్ ఎస్. పి. మూడు, కేరళకాంగ్రెసు మూడు ముస్లింలీగ్: మూడు, ఫార్వర్డ్‌బ్లాక్ రెండు, బి కె డి రెండు, ఇండిపెండెంట్లు 13, ఖాళీలు అయిదు.

రాజ్యసభ: కాంగ్రెసు 140, డి. ఎం. కె 12 సి పి ఐ 14 జనసంఘ్ 11 సంస్థాకాంగ్రెసు 11 బి కె డి. తొమ్మిది మార్క్సిస్టు: ఏడు, ముస్లిం లీగ్: అయిదు స్వతంత్ర. మూడు, నోమినేటెడ్: రెండు ఆకాలీదళ్: రెండు, ఎ డి. ఎం. కె రెండు ఫార్వర్డ్‌బ్లాక్ (మార్క్సిస్టు): ఒకటి, పి. డబ్ల్యు. పి: ఒకటి యు. డి. ఎఫ్ ఒకటి, పి. ఎస్. పి ఒకటి రిపబ్లికన్: ఒకటి, ఎ పి. హెచ్ ఎల్. పి: ఒకటి, ఇండిపెండెంట్లు 11. నామినేటెడ్: 11. ఖాళీలు: మూడు.

భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన శ్రీ బి డి జట్టి

లోకం తీరు

"ఆ జ్యోతిష్కుడి మాట పట్టుకుని గోళ్ళుగిల్లుకుంటూ కూర్చోక, ఈసారైనా మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నించండి!"

సంవత్సరం పొడుగునా

కిరోసిన్ కొరత: లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 27— 1974-75 సంవత్సరం మిగతా కాలానికి అవసరమైన దానికన్నా కిరోసిన్ 15 నుంచి 20 శాతం తక్కువ లభిస్తుంది.

పెట్రోలియం, రసాయనాలశాఖ సహాయ మంత్రి షా నవాజ్ ఖాన్ నేడు లోకసభలో ఈ విషయం చెప్పారు.

ఈ కాలానికి 30 లక్షల టన్నుల కిరోసిన్ లభ్యమవుతుందని ఆయన తెలియజేశారు.

ఈ సంవత్సరం క్రూడాయిల్, తదితర పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతికి 1120 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం కేటాయింపు అవసరం కాగలదని ఆయన చెప్పారు.

గుంటూరు జిల్లా గ్రామంలో సర్పంచ్ దారుణ హత్య

ఆంధ్రజ్యోతి ప్రతినిధి

గుంటూరు, ఆగస్టు 27— దర్శి సమీపాన పుల్లారెడ్డిపాలెం గ్రామంలో మొన్న పాయంత్రం పొలంవద్ద నిద్రిస్తున్న సర్పంచ్ శ్రీ పున్నం నారాయణను దారుణంగా హత్యచేసినట్లు ఇక్కడికి అందిన సమాచారం తెలుపుతున్నది.

పోలీసుల కథనం ప్రకారం శ్రీ నారాయణ పొలం వద్ద నిద్రిస్తుండగా ఎం. హనుమయ్య మరి 11 మంది అతనిపై దాడి చేసి మారణాయుధాలతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు. మొండాన్ని వదిలి హంతకులు తల ఎత్తుకొని పోయారు.

పోలీసులు సరస్తులకోసం గాలిస్తున్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. ప్రభాకరరావు ఆ గ్రామానికి వెళ్ళి దర్యాప్తు జరిపారు.

ఇద్దరు యాత్రికులతో కొత్త సోయుజ్ నౌక ప్రయోగం

మాస్కో, ఆగస్టు 27— సోవియట్ యూనియన్ కొత్తరకం నౌక "సోయుజ్ 15" ను విజయవంతంగా ప్రయోగించినట్లు నేడు సోవియట్ అధికార వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

ఈ రకానికి చెందిన నౌకలు భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 1—28 గంటలకు ప్రయోగించారు. ఇందులో ఇద్దరు యాత్రికులు వున్నారు. వారు రోదసి యాత్ర చేపడం ఇదే ప్రథమం

డెమిన్‌కు ఇద్దరు యాత్రికులకన్నా లైన కుమారులు. ఒక మనుమడు వున్నాడు. కావున తాతగారున్న వ్యక్తి రోదసి యాత్రలో పాల్గొనడం ఇదే ప్రథమం.

సోయుజ్—14 యాత్రతో ప్రారంభమైన పరిశోధనలను, ప్రయోగాలను కొనసాగించడం ఈ కొత్త ప్రయోగం లక్ష్యం. అంటే పోయుజ్—15 రోదసినౌక భూమిచుట్టూ పరిభ్రమిస్తున్న అంతరిక్ష పరిశోధనాలయంతో అను సంధానం పొందనున్నదన్నమాట.

కర్నల్ పుగచోవ్ వయస్సు 32 సంవత్సరాలు. అతడు సైనిక విమాన యాన శిక్షణ కేంద్రం నుంచి శిక్షణ పొందినవాడు. అతనిది ఓల్గా నది తీరాన సరతోవ్ నగరం దగ్గర కుగ్రామం. అతడు 1965 నాటి సోయుజ్ యాత్రికుల శిక్షణ కేంద్రంలో ప్రవేశించాడు అంటే అలెగ్జెనోవ్ రోదసీలో ప్రవేశపెట్టిన తర్వాత కర్మాగారమైన రోదసి యాత్ర జరిపిన రోజులలో అతడు రోదసీ యాత్రికుడుగా శిక్షణ పొందడం ప్రారంభించాడన్నమాట. అతని అరేళ్ళ కుమారుడు. మూడు సంవత్సరాల కుమార్తె వున్నారు.

1969 లో తొలి అంతరిక్ష పరిశోధన కేంద్రాన్ని స్థాపించడంలో, సోయుజ్—15 యాత్రికులకు శిక్షణ గరపడంలో ప్రముఖ పాత్ర వహించిన రోదసీ విజేత వొలెరీ బైకోవ్స్కీ ఈ నూతన ప్రయోగాన్ని గురించి చెబుతూ ఇలా అన్నారు.

'యాత్రికులు ఇద్దరు కడు సమర్థులు. ఈ యాత్ర సన్నాహాలు జరిపడంలో వారు ఎన్నో అగ్నిపరీక్షలను ఎదుర్కొన్నారు. జెనాడీ సరిఫనోవ్, లెవ్ డెమిన్ ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిభావంతంగా నిర్వహించారు. వారు యాత్రకు అర్హులవారుగా వున్నారో లేదో తెలుసుకోవడానికి పరిశీలనలు జరిపిన నిపుణుల బృందం వారి శక్తి సామర్థ్యాలను చూచి మిక్కిలి సంతృప్తి పొందింది. ఈ యాత్రికులు కర్తవ్యనిర్వహణలో వారు అత్యంత సమర్థులై వున్నారని నివేదికలు ప్రకటించాయి'

బ్రిటిష్ రేడియో వెల్లడి

లండన్, ఆగస్టు 27— సోవియట్ యూనియన్ ఇద్దరు యాత్రికులతో సోయుజ్—15 రోదసీ నౌకను బయలుదేరదీసి ప్రయోగించినట్లు మిన్న రాత్రి బ్రిటిష్ రేడియో ఎమిస్యోర్ కేంద్రం వెల్లడించింది.

సోవియట్ యూనియన్ సూర్యుని రోదసీ ప్రయోగాలను కూడా కనుగొనగల్గిన శ్రీ జోస్ఫ్ పెర్రి ఈ కొత్త ప్రయోగాన్ని భారత కాలమానం ప్రకారం మిన్న రాత్రి 1-30 గంటలకు వీక్షించినట్లు తెలియజేశారు.

స్టార్ హోమో కూడా సోయుజ్ నౌక ప్రయోగాన్ని గుర్తించే సంకేతాలను పంపించినట్లు స్పెయిన్ రేడియో, కేంద్రం నిర్వాహకులు తెలియజేశారు.

సైప్రస్ సమస్యపై రష్యా సూచనకు అమెరికా తిరస్కృతి: టర్కిష్ నాయకులతో వాల్డీమ్ చర్చలు

వాషింగ్టన్ ఆగస్టు 27— సైప్రస్ సమస్యపై అంతర్జాతీయ సమావేశం జరగాలన్న సోవియట్ యూనియన్ సూచనను అమెరికా విన్న తిరస్కరించింది. ఈ సమస్య పరిష్కారానికి మరొక ఫోరమ్ ఏర్పాటుచేయడం వల్ల ఉపయోగం వుండబోదని అమెరికా పేర్కొన్నది.

విదేశాంగశాఖ ప్రతినిధి రాబర్ట్ అండర్సన్ ఒక ప్రకటనచేస్తూ సోవియట్ ప్రతిపాదన ఆ వివాదంలోని ప్రధానాంశాలు సైప్రస్‌లోని గ్రీక్, టర్కిష్ ప్రతినిధులకు, దాని పాత రాజ్యాంగానికి హామీ నిచ్చిన బ్రిటన్, గ్రీస్ టర్కీ ఆమోదయోగ్యమైన పద్ధతిలో ఏమేరకు ఎటి అభ్యంతరంలేదని పేర్కొన్నారు.

సైప్రస్‌నుంచి విదేశ సేనలను ఉపసంహరించుకోవాలని, ఈ సమస్యపై సైప్రస్, గ్రీస్, టర్కీ, బ్రిటన్ సంయుక్తంగా 15 దేశాల ప్రతినిధుల సమావేశం జరగాలని సోవియట్ యూనియన్ చేసిన ప్రతిపాదనను తాము అమోదిస్తున్నట్టు గ్రీస్ ఈ వరకే పేర్కొన్నది

టర్కిష్ నాయకులతో వాల్డీమ్ సుదీర్ఘ చర్చలు

అంకారా, ఆగస్టు 27— సమితి ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డీమ్ నిన్న రాత్రి మొత్తం టర్కిష్ ప్రతినిధి నాయకులతో సైప్రస్ సమస్యపై మదిర్పైన చర్చలు జరిపారు. అనంతరం అయన పత్రికల వారితో మాటాడుతూ సైప్రస్ శాంతి పరిరక్షణకు తిరిగి ప్రారంభించాగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సంప్రతింపులు వచ్చే 48 గంటలలో ప్రారంభం కాగలవని తాను ఆశించినప్పటికీ ప్రతి ఒక్కరు ప్రస్తుత ప్రతిష్టంభనను అధిగమించగలరని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు

టర్కిష్ ప్రధాని జులెంట్ ఎసెవిట్‌తో వాల్డీమ్ మూడు గంటలపేపు చర్చలు జరిపారు.

టర్కిష్ సైప్రియట్ నాయకుని ప్రకటన

నికోసియా ఆగస్టు 27— సైప్రస్ సంక్షోభాన్ని గ్రీస్ సమితి జనరల్ అసెంబ్లీకి తీసుకొనివెళ్ళే వత్తిడిలో సైప్రస్‌లో స్వతంత్ర టర్కిష్ రిపబ్లిక్‌ను నెలకొల్పగలమని టర్కిష్ సైప్రియట్ నాయకుడు డెంక్టాష్ నిన్న ప్రకటించారు.

సైప్రస్‌పై గ్రీక్ సైప్రియట్స్ గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించిన సమయంలో కార్యదర్శి కర్ట్ వాల్డీమ్ నిన్న రాత్రి మొత్తం దీనిని ఆక్రమించుకొనడానికి టర్కీ యత్నించగలదని అయన హెచ్చరించారు.

రష్యాకు గ్రీస్ సమాధానం

ఏథెన్సు ఆగస్టు 27—సైప్రస్ సంక్షోభం ఎ ష్కారానికి సూచించిన పరిష్కారానికి గ్రీస్ తన అమోదాన్ని తెలియజేస్తూ సోవియట్ యూనియన్‌కు గ్రీస్ అధికార రేడియో వర్తమానం పంపింది

దారిద్ర్య నిర్మూలనకు సమైక్య కృషి

ప్రజలకు ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ ఆగస్టు 27—గతంలో విదేశ దురాక్రమణ జరిగినప్పుడు వ్యవహరించినట్లుగా ప్రజలు ఇప్పుడు కూడా ఏకత్రాటిపై నిలబడి దారిద్ర్యం అధిక ధరలు అనే జంట సమస్యలను ఎదుర్కొనాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ఉద్బోధించారు

తన నివాసగృహం సమీపంలోని కాలనీల ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ కొంతమంది స్వార్థపరులు ప్రజల ఇబ్బందులను తమ ప్రయోజనాలకోసం వినియోగించుకోగలరని చూస్తున్నారని వారు సవదేశ పులారు అనే పర్యావరణం చేయడానికి యత్నిస్తున్నారని ఆమె అన్నారు

గుజరాత్, బీహార్‌లలో ఇటీవల జరిగిన ఆందోళనలను గురించి ప్రస్తావిస్తూ అవి ఏమి వంటి కొన్ని చెడుగుణాలను నిర్మూలించవలసిన మాట వాస్తవమని ప్రధాని చెప్పారు.

అయితే, ఆందోళన దృక్పథం అదుపుతప్పి తోడ్పడబోదని అవినీతి అక్రమ లాభార్జన, బ్లాక్ మార్కెటింగ్ వంటి చెడులను నిర్మూలించడానికి ప్రయత్నంతో పనిచేయవలసిన అవసరమున్నదని శ్రీమతి ఇందిరా గాంధి కోరారు

విద్యార్థులు ఒక ఏడాదివాటు విద్యాభ్యాసానికి స్వస్తిపెట్టి ఆందోళనలు చేయాలన్న మాటను ప్రధాని ఖండించారు ఇదివిద్యార్థుల, వారి తల్లిదండ్రుల ప్రయోజనాలకు భంగకరమని ఆమె హెచ్చరించారు

ఆందోళనలలో పాల్గొనవద్దని పిల్లలు మాత్రమే పాల్గొంటున్నారని శ్రీమతి గాంధి చెప్పారు.

సమ్మెకాలంలో పత్రికలలో రైల్వేశాఖ ప్రకటనలు

వివరాలు వెల్లడించడానికి ఉప మంత్రి తిరస్కృతి: ప్రతిపక్ష సభ్యుల నిరసన

న్యూఢిల్లీ, ఆగస్టు 27— రైల్వే కార్మికుల సమ్మె కాలంలో పత్రికలు, ఆగ్నేయ రైల్వేలు వార్తాప్రకటనలు ఇచ్చిన అడ్వర్‌టైజ్‌మెంట్ల వివరాలను వెల్లడించడానికి ప్రభుత్వం నిరాకరించడం నేడు లోకసభలో ప్రతిపక్ష సభ్యుల తీవ్ర నిరసనకు దారితీసింది.

ఈ విషయమై ప్రతిపక్ష సభ్యులు పదే పదే ప్రశ్నించగా ఈ విషయాన్ని రహస్యంగా ఉంచవలసివున్నదని కాబట్టి దాన్ని వెల్లడించరాదనుకుని రైల్వే ఉప మంత్రి శ్రీ బురేష్ బదులుచెప్పారు.

దానిపై ప్రతిపక్ష సభ్యులు స్పీకర్‌ను ప్రశ్నించగా అది ఏ విధంగా రహస్య సమాచారమో తెలియజేయాలని మంత్రిని స్పీకర్ కోరారు

ఈ వివరాలను వెల్లడించడానికి లిగడ రేడియో, సమాచార శాఖ మంత్రి నిరాకరించారని అందువల్ల దీనిపై ఆయనతో సంప్రతింపులు జరపవలసిన తరుణం కొంత వ్యవధికావాలని శ్రీబురేష్ స్పీకర్‌ను కోరారు.

దీనిపై ప్రతిపక్ష సభ్యులు 15 నిమిషాల పాటు తీవ్ర నిరసనలు తెలియజేసిన తర్వాత తన సహ మంత్రితో చర్చలు జరపడానికి మంత్రి రేవతీపతిరాజు వ్యవధి నివ్వాలన్న శ్రీ వాజ్‌పాయ్ సూచనతో స్పీకర్ ఏకీభవించారు.

పార్లమెంట్ ఆమోదించిన న్యాయానికి ప్రభుత్వం సమాధానం చెప్పవలసివుంటుందని శ్రీ వాజ్‌పాయ్, శ్రీ జ్యోతిర్మయిబసు ప్రభృతులు వాదించారు. ప్రభుత్వం తగు సమాధానం ఇవ్వని పక్షంలో వార్తాపత్రికలనుంచి సభ్యులు సమాధానాన్ని పొందవలసివుంటుందని అయన అన్నారు.

అంతకుముందు మార్క్సిస్టు సభ్యుడు శ్రీ అజిత్‌కుమార్ సాహా మాట్లాడుతూ కలకత్తాలో సమాచార పత్రికలు రైల్వేప్రకటనలు ఎందుకు ఇవ్వలేదూ అని ప్రశ్నించారు.

జూలై 8 రైల్వేలో సమ్మెమొదలయిన పత్రికలకు మాత్రమే అడ్వర్‌టైజ్‌మెంట్స్‌కు అర్హత కలదని, ఈ విషయం పార్టీల ప్రతినిధులపై ఎట్టి వివక్ష చూపరాదని ఉప మంత్రి బురేష్ చెప్పారు.

రైల్వే కార్మికుల సమ్మె కాలంలో తూర్పు ఆగ్నేయ రైల్వేలు, వార్తా పత్రికలలో అడ్వర్‌టైజ్‌మెంట్లకు 365,084 రూపాయలు ఖర్చుచేసినట్టు శ్రీ వాజ్‌పాయ్ తెలియజేశారు

నెల్లిమర్ల జూట్ మిల్ లాకౌట్ ఎత్తివేత

("ఆంధ్రజ్యోతి విలేకరి)

విశాఖపట్నం ఆగస్టు 27— నెల్లిమర్ల జనవరి మిల్ యాజమాన్యం నిన్న సోమవారంనుంచి ఫ్యాక్టరీలో లాకౌట్‌ను ఎత్తివేసింది. అయితే కార్మికులెవ్వరూ పనులకు హాజరుకాలేదు. తొలగించిన కార్మికులను తిరిగి పనులలో నికి తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు

గత జూలై నెలలో పోలీసు కాల్పులు జరిగిన అనంతరం ఫ్యాక్టరీ యాజమాన్యం 155 మంది కార్మికులను సస్పెండ్ చేసింది. కందరిని తొలగించింది ఈ ఫ్యాక్టరీలో 3 500 మంది కార్మికులు పని చేస్తున్నారు

ఇలా ఇలా వుండగా నెల్లిమర్ల జూట్ మిల్ కార్మిక సంఘం అధ్యక్షుడు విజయ్ మెరకు పాల్ సరఫరాదారులు ఫ్యాక్టరీ నూనెలు పైజరీ సిబ్బందికి వాల్ ఎయిర్ నిరిపివేశారు. ఇంట్లలో ఎవరిచేసే పనులు కూడా సమలు మానివేశారు

విశాఖ నక్సలైట్ ఖైదీల నిరాహార దీక్ష

విశాఖపట్నం సెంట్రల్ జైలులో ఒక సెల్‌మంచి మరొక సెల్‌కు ఇదివరి చేసినందుకు నిరసనగా ఇద్దరు నక్సలైట్ ఖైదీలు శ్రీరమణారెడ్డి శ్రీ ఆర్ కళ్యాణిత్వక నిరవధికంగా నిరాహారదీక్ష చేపట్టారు

ఆఫ్ నిస్తాన్‌తో పాక్ సంబంధాలు

ప్రధాని భుట్టో వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 27— పాకిస్తాన్‌కు అఫ్ఘనిస్తాన్‌లో మాత్రమే పత్రనిధులాలు లేవని ప్రధాని భుట్టో నిన్న ఇక్కడ అసెంబ్లీలో చెప్పారు. అయితే దానితో సత్సంబంధాలు నెలకొనేటట్లు పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ అవసరం నిస్తున్న విధానాన్ని భుట్టో ఏమన్నారు.

పాకిస్తాన్‌వల్ల ఆఫ్ఘనిస్తాన్ అవసరం నిస్తున్న విధానాన్ని భుట్టో ఏమన్నారు.

వరదన్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ రామానుజన్ అగ్నేయపు రైల్వే జనరల్ మేనేజర్‌గా ఇటికి అయ్యారు.

మంగళగిరి టైర్ ఫ్యాక్టరీ పనులు త్వరలో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి

హైదరాబాద్ ఆగస్టు 27— గుంటూరు జిల్లా మంగళగిరిలో 28 కోట్ల వ్యయంతో నెలకొల్పబోతున్న పైప్ ట్యూబుల ఫ్యాక్టరీ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి

ఇక్కడ జరిపిన సమావేశాన్నిబట్టి రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యదర్శి శ్రీ ఎస్ భగవాన్‌దాస్ నేడు లండన్‌లో డన్‌లప్ కంపెనీతో ఒప్పందం పై సంతకాలు చేశారని తెలుస్తున్నది డన్‌లప్ కంపెనీ ఈ ఫ్యాక్టరీకి సాంకేతిక సహకారం చేస్తున్నది

ఈ పరిశ్రమ కొత్త మోటార్ ఫ్యాక్టరీలో ఎక్కడానికి అవసరమైన టైర్లు తయారు చేసి సరఫరా చేయగలిగిన పరిశ్రమ మరొక కొత్త మోటార్ కోసం చూస్తున్నదని కూడా తెలుస్తున్నది.

ఈ పైప్లు, ట్యూబుల ఫ్యాక్టరీలో కొత్త మోటార్లు పుట్టేందుకు ఒక రాష్ట్రానికి సరైన కంపెనీ ఎంపికలను వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ భగవాన్‌దాస్ విదేశాలనుంచి స్వదేశంలో తిరిగి వచ్చిన తరువాత ఆ రంగంలో కొత్త మోటార్ విషయంలో అంతిమ నిర్ణయం తీసుకుంటారని తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా ప్రధాన ప్రమోటర్లయిన రాష్ట్ర వారిగ్రామీణాభివృద్ధి సంస్థ ఫ్యాక్టరీకి సంబంధించిన ముగిలిన పనులను కొనసాగిస్తున్నదని తెలుస్తున్నది.

శ్రీ భగవాన్‌దాసుకు ఐక్యరాజ్య సమితిలో పదవి ?

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాస్ ఐక్యరాజ్యసమితిలో పనిచేసే నిమిత్తం ఏదేశానికు పిలుపొస్తున్నదు విశ్వాసయోగ్యంగా తెలుస్తున్నది.

ప్రస్తుతం విదేశాలలోవున్న శ్రీ భగవాన్‌దాస్, తన కర్తవ్యానికి ముందు మ్యూనిసిపాలిటీ తలుచుకోవగా, శ్రీ భగవాన్‌దాస్ ఐక్యరాజ్య సమితిలో పని చేయడానికి వెళ్ళాలని అనుకుంటే తనకు అభ్యంతరంలేదు శ్రీ సంగకారాలు అన్నట్టు కూడా తెలిసింది.

రెండు నెలలలో రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఎ కృష్ణస్వామి శ్రీ భగవాన్‌దాస్ సానంలో ప్రధాన కార్యదర్శి అయ్యే అవకాశాలున్నాయి

ఇది ఇలా వుండగా అధికారులు గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ కె వి సూర్యనారాయణను పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టరుగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది

ఇప్పటివరకు అర్థశాస్త్రలోవున్న డాక్టరు పి కృష్ణారావు వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవహారాలు చూస్తారు

అటవీ శాఖ కార్యదర్శిగా శ్రీ చూడ్కి నాలాయణ స్థానా మాజీ వర్గీకి వర్కర్ కార్యదర్శి శ్రీ గింగోపాధ్యాయ నియమితులు అయ్యారు.



తుపాకి గొట్టం ద్వారా అధికారం పగుదన్న మావో అభిప్రాయంతో శ్రీ జయప్రకాశ్ ఏకీభవిస్తున్నారట.

'గుప్తధనం చెలామణిలోకి రావడానికి అనుమతించవలు'

—రాజ్యసభలో శ్రీ గణేష్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 27— గుప్తధనం చెలామణిలోకి రావడానికి అనుమతించడంతో పని ఆరిగా రాష్ట్ర మంత్రి శ్రీ కె ఆర్. గణేష్ నేడు రాజ్యసభలో స్పష్టంచేశారు

శ్రీ వీరేంద్రపాటిల్ అడిగిన ప్రశ్నకు అయిన సమాధానమిస్తూ గుప్తధనం చెలామణిలోకి రావడానికి అనుమతించడమంటే గుప్తధనం న్యాయంగడానికి తోడ్పడేనని అన్నారు.

గుప్తధనాన్ని సమగ్ర పద్ధతుల ద్వారా అరికట్టాలన్నదే ప్రభుత్వ దృఢ సంకల్పమని ఆయన చెప్పారు.

బ్లాక్ మార్కెట్లు, పన్నులు ఎగవేసేవారు, వంటి నిర్దిష్ట నేరాల కేసులలో అంతరంగిక విచారణ జరిపి నిర్ణయాన్ని ప్రకటిస్తారా అని శ్రీ ఎస్. ఎస్. మరిస్వామి ప్రశ్నించగా ఆర్థిక నేరాల గురించి ఎత్తి చేసిన లా కమిషన్ కూడా అటి తర్వాత గురించి సిఫారసు చేయలేదని. అందువల్ల వారికి అంతరంగిక విచారణ జరిపి పన్నుల ఎగవేతదారులు గురించి సమాచారం ఇస్తారని ఆయన సెలవిచ్చారు.

'గుప్తధనం చెలామణిలోకి రావడానికి అనుమతించవలు'

—రాజ్యసభలో శ్రీ గణేష్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 27— గుప్తధనం చెలామణిలోకి రావడానికి అనుమతించడంతో పని ఆరిగా రాష్ట్ర మంత్రి శ్రీ కె ఆర్. గణేష్ నేడు రాజ్యసభలో స్పష్టంచేశారు

శ్రీ వీరేంద్రపాటిల్ అడిగిన ప్రశ్నకు అయిన సమాధానమిస్తూ గుప్తధనం చెలామణిలోకి రావడానికి అనుమతించడమంటే గుప్తధనం న్యాయంగడానికి తోడ్పడేనని అన్నారు.

గుప్తధనాన్ని సమగ్ర పద్ధతుల ద్వారా అరికట్టాలన్నదే ప్రభుత్వ దృఢ సంకల్పమని ఆయన చెప్పారు.

బ్లాక్ మార్కెట్లు, పన్నులు ఎగవేసేవారు, వంటి నిర్దిష్ట నేరాల కేసులలో అంతరంగిక విచారణ జరిపి నిర్ణయాన్ని ప్రకటిస్తారా అని శ్రీ ఎస్. ఎస్. మరిస్వామి ప్రశ్నించగా ఆర్థిక నేరాల గురించి ఎత్తి చేసిన లా కమిషన్ కూడా అటి తర్వాత గురించి సిఫారసు చేయలేదని. అందువల్ల వారికి అంతరంగిక విచారణ జరిపి పన్నుల ఎగవేతదారులు గురించి సమాచారం ఇస్తారని ఆయన సెలవిచ్చారు.

హైదరాబాద్‌లో నిష్పాదవ్వాల అక్రమ వినియోగానికి డాక్టర్ల సహకారం

హైదరాబాద్, ఆగస్టు 27— పెక్కుమంది డాక్టర్ల అనారోగ్యతో హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించబడుతున్నట్లు కొన్నుండే మత్తు పదార్థాల అక్రమ వినియోగం వ్యవహారాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంతమొందింపజేయగలదని ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఈ రాజమల్లు నేడిక్కడ విలేకరుల సమావేశంలో పేర్కొంటారు.

ఇంతవరకు జరిపిన దర్యాప్తు బట్టి సంవత్సరానికి చెందిన పెక్కుమంది పద్దులు, నగరంలోని కొందరు విద్యార్థులు ఈ మత్తు పదార్థాలకు అలవాటుపడినట్టు తేలినదని శ్రీ రాజమల్లు తెలియజేశారు.

నగరం మధ్య భాగంలో ఎన్

1974 ఆగస్టు 28 బుధవారం	1974 ఆగస్టు 29 గురువారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఉ. రా. శుద్ధ ఏకాదశి: పూ 4.05 పూర్వాషాఢ రా॥11.47 వర్జ్యం: ఉ॥ 8.08 నుంచి 9.12 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఉ. రా. బహుళ ద్వాదశి. పూ॥ 5.51తు ఉత్తరాషాఢ రా॥ 2.13 వర్జ్యం: ఉ॥ 8 36 నుంచి 10.22 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

వ్యాగన్లలో నిల్వలు

"కూటికొరకె కోటి విద్యలు" అన్నట్టు, అక్రమ లాభాలకు అనేక మార్గాలు. లాభాలపై దాహం పెరుగుతున్నకొద్దీ, వాటిని ఆర్జించడానికి మార్గాలు పెరుగుతున్నాయి.

మొన్న పార్లమెంటులో వెల్లడైన ఒక విషయాన్ని చూడండి: నిత్యావసర వస్తువులతో నిండిన వ్యాగన్లు పందలాదిగా వారాల తరబడి రైల్వే స్టేషన్లలో నిలిచిపోతున్నవట. గడువు తీరిపోయినా వ్యాపారస్తులు వాటినుంచి సరకును దించరు. ఒకవేళ దించినా, వాటిని గుడ్స్ షెడ్డులలోనే నిల్వ వుంచుతున్నారు.

రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఖురేషి మొన్న లోకసభలో వెల్లడించిన దాన్నిబట్టి ఈ విధంగా ఒక్క న్యూఢిల్లీ స్టేషన్ వద్దనే 661 వ్యాగన్లు నిలిచిపోయివున్నాయి. మరొక 302 వ్యాగన్లనుంచి సరకును దింపినా, అది గుడ్స్ షెడ్డులలోనే మిగిలిపోయింది ఈ విధంగా నిల్వవుంచిన సరకులో ఆహార ధాన్యాలు, వస్త్రధాన్యాలు, సబ్బులు, అగ్గిపెట్టెలు, టైర్లు, పేపరు, ఇనుము, సిమెంటు, బొగ్గు, మరెన్నో వస్తువులున్నాయి

నిత్యావసర వస్తువుల దొంగ నిల్వలను వెలికితీయడానికి ప్రభుత్వాలు బహుముఖంగా విశ్వప్రయత్నం చేస్తున్నాయి కొన్ని రాజకీయ పక్షాలుకూడా తమంతట తాము ఇందుకు ఉద్యమాలను సాగిస్తున్నాయి. కాని, ప్రభుత్వానికి చెందిన రైల్వేయార్డులలో, స్టేషన్ల లోనే ఈ విధంగా అక్రమమైన నిల్వలు వుండడం, ఈ నిల్వలను ప్రభుత్వానికి చెందిన శాఖలే వినియోగపడడం ఆశ్చర్యకరం.

సరకులు దించని వ్యాగన్లు నిలిచిపోయిన స్టేషన్లను కూడా శ్రీ ఖురేషి పేర్కొన్నారు. అవన్నీ ఉత్తర భారత ప్రాంతంలోనివి మరి ఈ విధంగా, మిగిలిన రాష్ట్రాలలోని స్టేషన్లలో ఎన్ని వందల, వేల వ్యాగన్లు నిలిచిపోయి వున్నవో తెలుసుకోవలసిందే.

నిత్యావసర వస్తువులకు కొరత సృష్టించడానికి, వాటి ధరలను పెంచి అక్రమ లాభాలు ఆర్జించడానికి ఇదొక మార్గం. దీన్ని అరికట్టడానికి డెమరేజ్ వార్ఫేజ్ ఛార్జీలను పెంచుతామని శ్రీ ఖురేషి గత శనివారంనాడు రాజ్యసభలో హెచ్చరించారు. కాని, ఈ ఛార్జీలను పెంచినంతమాత్రాన ఈ అక్రమ పద్ధతి నిస్సత్తి కాగలదా? పెంచిన ఛార్జీలతో కలిపి సరకులను పించి ప్రజలనుంచి తమ నష్టాన్ని రాబట్టుకోడానికి వ్యాపారస్తులు ప్రయత్నించరా?

సోమవారంనాడు లోకసభలో శ్రీ ఖురేషి మరొక ప్రకటన చేస్తూ వ్యాగన్లనుంచి సరకులను ఖాళీ చేయడానికి గరిష్ఠ వ్యవధిని 22 రోజులనుంచి వారం రోజులకు తగ్గిస్తామని, ఇందుకోసం అవసరమైతే రైల్వే చట్టాన్ని సవరిస్తామని చెప్పారు. నిజానికి ఇది కూడా చాలదు. ఈ విధ చర్యలతోపాటు, బుద్ధిపూర్వకంగా సరకులను దింపడంలో ఆలస్యం చేసేవారిని కఠినంగా శిక్షించడానికి కూడా చర్యలు గైకొనాలి. వ్యాపారస్తుల అక్రమ పద్ధతులవల్ల ఇటు కృత్రిమంగా వస్తువులకు కొరత ఏర్పడి ధరలు పెరగడమేకాక, మరొకవైపున వ్యాగన్లకు కొరతకూడా ఏర్పడుతుంది. వస్తువుల రవాణాకు అంతరాయం ఏర్పడుతుంది ఈ దృష్టినుంచి చూచినా, ఇది రైల్వే శాఖ కఠిన చర్యలు తీసుకోవలసిన విషయంగా పరిగణించక తప్పదు.

రైల్వేలకు కలుగుతున్న నష్టాలకు వాటి నిర్వహణలో జరుగుతున్న ఇట్టి అవకతవకలెన్నో కారణం. వీటివల్ల రైల్వేలు వస్తువుల రవాణా విషయంలో పెట్టుకున్న లక్ష్యాలను సాధించలేక పోతున్నాయి దాని ఫలితంగా రావలసిన ఆదాయాన్ని నష్టపోతున్నాయి. ఆ నష్టాన్ని భర్తీ చేసుకోవడానికి ప్రజలపై హెచ్చు రేట్ల రూపంలో, ఛార్జీల రూపంలో అదనపు భారాన్ని మోపుతున్నాయి. నిర్వహణ లోపాలను తొలగించుకున్నవాడు, తన సామర్థ్యాన్ని పెంచుకున్నవాడు, నిజానికి రైల్వేలు ఇప్పటవలె భారీనష్టాలకు లోనుకానక్కరలేదు.

కల్తీ నిరోధానికి పబ్ ఇన్‌స్పెక్టర్ల నియమకం

మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27— వైద్య, ఆరోగ్యశాఖ సర్వీసులలో ఆహారం, మందుల కల్తీ నిరోధక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక డైరెక్టరేటును త్వరలో నెలకొల్పనున్నట్టు మంత్రి వెల్లడించారు. ఈ విధంగా రాష్ట్రంలో 21 జిల్లాలలోను జిల్లాకు ఒక పబ్ ఇన్‌స్పెక్టరును నియమిస్తారు.

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు ఈ విషయాలను నేడిక్కడ పత్రికాగోష్ఠిలో వెల్లడిస్తూ, దీనికి ఏడాదికి రెండు లక్షల వ్యయం అవుతుందన్నారు.

ప్రస్తుతం కల్తీ నిరోధక వ్యవహారాలు ఎత్తివేయడానికిపోలీసుశాఖ ఐ. జి. హోదాలో ఒక డైరెక్టరు. నామ మాత్రపు సిబ్బంది వున్నారు. ఈ శాఖను పూర్తి హంగులతో ఏర్పరచడానికి ఏడాదికి కోటి రూపాయలు కర్చవుతుందని ఈ పద్ధతి మహాభారమని ప్రభుత్వం వుందని శ్రీ రాజమల్లు వివరించారు.

మరి దుకాణ, ఆహార పదార్థాల కల్తీ నిరోధక డైరెక్టరు శ్రీ వి. భాస్కర్ కృషి మంత్రి నిమిత్తమై గత జూలై 29వ తేదీన అయన పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి గత మూడు వారాలలో రెండు లక్షల రూపాయల విలువైన మూడు. ఆహార ధాన్యాలు కల్తీసరంపై పట్టుకున్నట్టు చెప్పారు.

కోర్టుకు ఉపయోగించే ఉత్తర్వు తీరాడుని నుంచి 25-వేల విలువైన పిస్తోలు మెంట్లు కూడా స్వాధీనం చేసుకున్నట్టు అయన తెలిపారు.

నగరంలో ఒక పట్టుకోసే పైడ్యుని వద్ద అనుమతి పత్రాలు లేకుండా నిల్వలు పట్టుకున్నారు. నగరంలోనే ఒక పెట్రు లేకుండా పెట్రోలు, మార్పిడా అమ్ముతున్న ఒక దుకాణం మీద మెమ్మ అంబర్ స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని కొన్ని మందుల షాపుల అలమారాలలో వారికి మార్పిడా, ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్టు తెలుస్తున్నది

నగరంలో ఇటీవల ప్రారంభించిన ఒక నర్సింగ్ హోం ప్రభుత్వ క్రిమినల్ మెడికల్ సంస్థకు చెందిన రక్తం దొంగిలించి, వేరేచోట్ బ్యాంకు నడుపుతున్నదని అనుమానిస్తున్నట్టు మంత్రి చెప్పారు. క్రిమినల్ మెడికల్ సంస్థలోని ముగురు ఉద్యోగులు ఆ పోలీసుబ్లడ్ బ్యాంకులో పనిచేస్తున్నట్టు కూడా తెలిసిందని అయన తెలిపారు దీనిపై విచారణకు ఉత్తర్వు జారీచేసామన్నారు

నకిలీవన్న అన్న ఆహార వస్తువులను రహస్యంగా పట్టుకోడానికి కృషి జరుగుతుందని మంత్రి వివరించారు

సెప్టెంబర్ మూడవవారంలో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ

ఉపముఖ్యమంత్రి పదవి వుండబోదని ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26— సెప్టెంబరు మూడవ వారంలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరుగనున్నది. కాని ఉప ముఖ్యమంత్రిగా ఎవరు నియమితులు కావడం లేదు. ప్రస్తుతం మంత్రివర్గ సభ్యులలో ఎవరిని తొలగించడం కాని, కొనసాగించడం కాని, వారిని మంత్రులుగా నియమించడం గాని జరుగదు.

ఈ రాత్రి ఢిల్లీనుంచి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు విలేకరులతో మాట్లాడుతూ, మంత్రివర్గ విస్తరణ గురించి తాము ఎవరితో ప్రస్తావించామని, విస్తరణ అవసరత వున్నదని అనుకూలించారని చెప్పారు.

ఉపముఖ్యమంత్రి పదవి

ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా కనిపిస్తున్న ముఖ్యమంత్రి విలేకరుల ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ, పత్రికా కథనాన్ని అమోదించని తరువాత ఉపముఖ్యమంత్రి నియామక అవకాశం లేదుకదా అని వ్యాఖ్యానించారు.

మంత్రివర్గ సభ్యుల నెవరినైనా తొలగించబోతున్నారా అని అడగగా "వాళ్ళు (మంత్రులను) ప్రశాంతంగా నిద్రపోనివ్వండి. అలాంటివేమీ వుండవు" అని అయన చెప్పారు.

కొత్తగా ఎంతమందినినియమించనున్నారన్న ప్రశ్నకు సమాధానం చెప్పడానికి అయన నిరాకరించారు.

ఢిల్లీలోవుండగా ముఖ్యమంత్రి కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ ఎస్. డి. శర్మ, రైల్వే శాఖ మంత్రి శ్రీ కె. పి. సింగ్ ప్రభృతులతో సంప్రదించారు.

వారికి ప్రణామాలకు తుది రూపం ఇవ్వడానికి సెప్టెంబరు 10 వ తేదీన ఢిల్లీకి వెళ్ళనున్న ముఖ్యమంత్రి 12 వ తేదీవరకు అక్కడే వుంటారు. కనుక మంత్రివర్గంలో కొత్తగా నియమించే వారిని గురించి అయన కేంద్ర నాయకులతో అప్పుడు చర్చలు జరిపే అవకాశాలు వున్నాయి.

సాగర్ కాల్వలకు పదికోటు

నాగార్జునసాగర్ కాలువల నిర్మాణానికి ఇంకను పూర్వం ఇచ్చిన సొమ్ము కాకుండా, ఈ సంవత్సరం మరొక 10 కోట్ల రూపాయలు కేంద్రం ఇచ్చే అవకాశాలు వున్నాయని ముఖ్యమంత్రి అభిప్రాయం వెలిబుచ్చారు.

అయితే ప్రణాళికలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 100 కోట్ల రూపాయలు కేటాయించవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు.

ప్రాజెక్టుకు ఇటీవల సందర్శించిన కేంద్ర నిపుణుల బృందం కూడా ప్రాజెక్టుకు ఏటా ఎంత కోట్లరూపాయలు కేటాయించాలని సిఫారసు చేసిందని అయన వెల్లడించారు. రాష్ట్రం అర్థరూపకల్పన కేంద్రం సామర్థ్యంతో వున్నట్లు కేంద్ర నాయకులతో జరిపిన చర్చలలో తాను కనుగొన్నట్టుగా అయన చెప్పారు.

రాష్ట్రంలో పర్యాటక వసతిగృహాలను గురించి కూడా ముఖ్యమంత్రి కేంద్ర నాయకులతో చర్చలు జరిపారు.

విలేకరులు ప్రశ్న కోరడానికి జరాలు చేయగా, కాంగ్రెసు అధిష్ఠానవర్గం జిల్లా కాంగ్రెసు కమిటీలకు తుది రూపం ఇవ్వవచ్చునని, 2, 3 రోజులలో ఒక ప్రకటన వెలువడగలదని అయన చెప్పారు.

పి.సి.సి అధ్యక్షులు శ్రీ వీరమాదనేని వెంకటనారాయణ ఈ సమస్యపై ఇ కా ఢిల్లీలో వున్నారు.

స్త్రీలకు ప్రాతినిధ్యం

మంత్రివర్గంలో మహిళలకు, ఐహీనులకు స్థానం వుండాలని ప్రాతినిధ్యం వుండాలనుకుంటున్నట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మంత్రివర్గ విస్తరణ విషయంలో మార్పుచేర్పులు సూత్రాలను వేటిని కేంద్రం తనకు సూచించకపోయినా, వచ్చే నెల రెండవ వారంలో తాను ఢిల్లీ వెళ్ళగలనని, అప్పుడు తాను తా భారం చేయనున్నట్టు శ్రీ వెంగళరావు వెల్లడించారు.

ఇండో-పాక్ చర్చలపట్ల ప్రధాని భుట్టో వింత వైఖరి

న్యూఢిల్లీ, ఆగస్టు 26 — ఇండియాతో తర్వలను ఇదుటివే తడబాటు కాక పాకిస్తానవలెనే తన ప్రమేయం నిర్లక్ష్యంతాన్ని పాకిస్తాన్ ప్రధాని భుట్టో నేడు ప్రదర్శించారు.

పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ సభ్యులకు తన సమస్యలకు సమాధానమిస్తూ, ఈ విషయం "తప్పు" ఏమి లేదని సమర్థించుకోగా.

మరొక ఆరు నెలలాగు దేశంలో అత్యయిక పరిస్థితిని పొడిగించడానికి ప్రతిపాదించిన అధికార తీర్మానాన్ని పార్లమెంటు ఆమోదించింది.

ఇయాన్నూరు పట్టిన అనేకమంది పెద్దలు పదవులకై తర్వలు జాయిదాపడడం, అర్థంతరంగా అగిపోవడం జరుగుతున్నదని భుట్టో తనపరిపాలనపట్ల రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

ఇండియాతో సమస్యలు కేవలం ఒప్పందం కుదిరి పరిష్కరించుకోవడమనుకున్నట్లు పాకిస్తాన్ ప్రధాని అన్నారు

తీర్మానం ఆమోదించుటకు సభలో ప్రతిపక్షపు సభ్యులు లేరు, ప్రతిపక్షపు సభ్యులు అబుల్ వాలీఖాన్ తీవ్ర విమర్శలతో ప్రసంగించిన అనంతరం ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.

వారం, పది రోజులలో రాష్ట్రానికి కొత్త గవర్నర్ నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్ ఆగస్టు 26 రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయ్‌దేశాయ్ నేటితో కొత్త గవర్నరు వారం, పదిరోజులలో నియమితులయ్యే అవకాశాలు వున్నాయని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

శ్రీ దేశాయ్ పదవీకాలం 1973 ఏప్రిల్ నెలతో ముగిసినప్పటికీ, రాష్ట్రపతి కొత్తగా పై నియామకాలు జరిపేవరకు ఆయన కొనసాగుతున్నారు.

మావోతో జయప్రకాశ్ ఏకీభావం

లండన్, 26—ఆగస్టు 26— తుపాకీ గొట్టం ద్వారా అధికారం వస్తుందన్న చైనా నాయకుడు మావోసేటుంగ్ అభిప్రాయంతో సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఏకీభవించారు.

అయితే తుపాకీ విప్లవమైన పాలకుల చేతులలో వుండాలని అయన అన్నారు.

ఇక్కడి ఒక సమావేశంలోనే ప్రసంగిస్తూ శ్రీ నారాయణ్, ప్రజాస్వామ్యంలో శ్రీ నారాయణ్, ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులని, అందువల్ల తుపాకీ ప్రజలచేతులలో వుండాలని అన్నారు.

భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రజలు అయిదేండ్లకొకసారి ఓటు చెయ్యడమేనని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

మద్రాసు, ఆగస్టు 27— మాజీ రాష్ట్ర మంత్రి నిర్వేదులై రాధాకృష్ణన్ హోటల్ లో కొలుకుంటున్నట్లు అయనకు చికిత్సచేస్తున్న డాక్టర్లు విన్న వెల్లడించారు.

త్వరితగతిన శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం

ప్రధానికి శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 26 — రాయలసీమలో ఉర్కిక్షి పరిస్థితులను తొలగించడానికి శ్రీశైలం ప్రాజెక్టును త్వరితగతిని పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని విన్నవించారు.

ఆయన హోం మంత్రి శ్రీ దీక్షితులు కలుసుకొని రాష్ట్రంలో నెలకొని వున్న పరిస్థితి గురించి వివరించారు

నేతాజీ పర్యాయ సంఘం నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 27— నేతాజీ సుభాష్ చంద్రబోస్ పరిస్థితి గురించి నివేదిక నివేదికను రేపు పార్లమెంటుకు సమర్పించేందుకు హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ తమ సంసిద్ధతను వ్యక్తంచేశారు.

ఈ నివేదిక హోంమంత్రి ప్రధాని ఒక లేఖ ఉపాధ్యక్షుడి పిఆర్ శ్రీ జి. డి. షెల్ విన్న లిఖితరూపంలో ఉదహరించారు.

"ఆత్మహత్యాదళం"

లండన్, ఆగస్టు 27— వీరోచిత పోరాటం మధ్యలో 200 మంది ఎత్తుకొనబడిన "ఆత్మహత్యాదళాన్ని" ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

ప్రతిపక్షం ఎక్కడ అణచివేత జరగకుండా పూర్తిగా అక్కడికి వీరు వెళ్ళి, తమ ప్రాణాలు త్యాగం చేయడానికి కూడా సిద్ధపడి పనిచేస్తారు. ఎదుర్కొంటూరని సుందర్ చెర్మన్ శ్రీ ప్రభుదాస్ రాజ్ సింగ్ చెప్పారు.

కోపరేటివ్ బ్యాంకులలో డిపాజిట్స్‌పై వడ్డీ హెచ్చింపు

బొంబాయి, ఆగస్టు 26— కొ ఆపరేటివ్ బ్యాంకులలో డిపాజిట్స్‌పై వడ్డీలను పెంచుకున్నట్లు రిజర్వ్‌బ్యాంకు వెల్లడించింది. అయితే పేరింగ్స్ అకౌంట్స్‌పై వడ్డీ 5.5 శాతం మాత్రమే వుంటుంది

ప్రత్యేక మానెగింపులు. ఆహారధాన్యాలు లాంటి పరకలకు ఇచ్చే అప్పులపై 16 శాతం వడ్డీ తీసుకోవడానికి అనుమతించింది. అంటే, ఇప్పుడు వున్న వడ్డీ రేటును రెండు నుంచి మూడుశాతం పెంచింది.

కడదిన నెల నాటికి వ్యాపారాలకు కొన్నిది శాతానికి వడ్డీరేటును పెంచిన తరువాతనే వర్తకం గైకొన్నది.

కేంద్ర, రాష్ట్ర ఎకనామిక్స్ అధీనంలో గల ప్రాథమిక సహకార సంఘాల పేరింగ్స్ అకౌంట్స్‌పై 5.5 శాతం వడ్డీ ఇస్తాయని. ఈ రేటు ఆగస్టు 16 వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని. ఏప్రిల్ డిపాజిట్స్‌పై డిపాజిట్స్ వ్యవధినిబట్టి మూడునుంచి ఎనిశాతం పెంచుతూ బ్యాంకు ఆదేశించింది.

ఆంధ్ర జైళ్ళలో రాజకీయ ఖైదీలు

లోకసభలో తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 26— సిపిఐ పార్టీకి చెందిన ఆంధ్ర జైళ్ళలో పెక్కు మంది రాజకీయ ఖైదీలు వట్టి నిర్బంధం ఖైదీలు ఉన్నారని అయన పేర్కొన్నారు.

ఇండియాలో ఏ రాజకీయ ఖైదీలున్నా అలాంటి దోపిడికి వ్యతిరేకంగా అమెరికా, కెనడా, స్విట్జర్లాండ్ నిరాటంకంగా పోరాటాలు చేస్తాయని ప్రధాని పేర్కొన్నారు.

అయితే నేటి పాలకులు తమ సమస్యను ప్రస్తావిస్తూ ఒక్క ఎత్తు బెంగాల్ జైళ్ళలోనే సుమారు నలభైమంది రాజకీయ ఖైదీలు వున్నారని అయన పేర్కొన్నారు.

ఇండియాలో ఏ రాజకీయ ఖైదీలున్నా అలాంటి దోపిడికి వ్యతిరేకంగా అమెరికా, కెనడా, స్విట్జర్లాండ్ నిరాటంకంగా పోరాటాలు చేస్తాయని ప్రధాని పేర్కొన్నారు.

అయితే ఇటీవల సంతకాలు చేసిన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం కూడా ప్రొఫెసర్ ముఖర్జీ పేర్కొన్నారు.

బీహారు మంత్రివర్గ విస్తరణ

రాంచీ, ఆగస్టు 26— బీహారు మంత్రి వర్గాన్ని విస్తరించనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడి నివాసంలో విలేకరులు వ్రాశారు సమావేశం చెబుతూ సూచనప్రాయంగా ఎల్లడించారు.

సూపర్‌బజార్‌ద్వారా సబ్సిడీలు

సబ్సిడీ నిత్యావసర వస్తువులలో ఒకటి. దానిని కిత్యం ప్రతివాడు వాడుతుంటాడు.

ఇటీవల సూపర్‌బజారు ప్రారంభించడంద్వారా సబ్సిడీకొరత ఎప్పుడొస్తుందోనని ఏ. డి. కార్డులవారికిమాత్రమే ఇస్తున్నారు. ఏ. పి. కార్డులకు ఇవ్వకుండావుండడం అనేది నిజమైన కారణాలు. ఎందువల్లనంటే బజారులో బ్లాక్‌లో అమ్మే వస్తువులధరం పెరగకుండా, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా సూపర్‌బజార్ ప్రయోజనం. అయితేనేమి ఏ వస్తువులు అయినా కొందరి గుత్తంపు కార్డులకుఇచ్చి కొందరికి ఇవ్వకుండా వుండడం చాలా అన్యాయం.

కనుక అన్నివర్గాల గుత్తంపు కార్డులవారికి సబ్సిడీ, ఇతర వస్తువులు ఇచ్చి న్యాయం చేయాలని, ధరలు అదుపులో వుండేలాచేయాలని ప్రభుత్వంవారిని, సూపర్‌బజార్ అధికారులను కోరుతున్నాము.

సి.హెచ్. వి. కృష్ణారావు,
లక్ష్మీపేట, విజయవాడ—10.

శ్రీ హెూరోచే ఆస్తుల వివరాల ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 26— ఉపరాష్ట్రపతి పదవికి ఎతివక్షం పోటీచేసిన శ్రీ హెూరోచే పొంగాలు స్థిరపరాస్తులు ఎమి లేవు అయినకు 888 రూ యేడు బ్యాంకులో వుంది అప్పులేమీలేవు ఏమీ కాదువు ది. అతారు బ్యాంకు ఇంకా ఏమీలేవు.

శ్రీ హెూరో తన్ని రాత్రి ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రధాన కమిటీకి పంపిన లిఖిత వాంగ్మూలమని ప్రకటనలో ఈ వివరాలు తెలియజేశారు.

శ్రీ మధుదండవతి ఈ నియమం ప్రకటించారు.

తన భార్యకు రాంచి జిల్లా గొవిందపూర్ గ్రామంలో 72 సెంట్ భూమి కలదని, రాంచి నిడ్కణం మంగళూరులో రెండు లక్షల విలువైన వజ్రం కలదని కూడా వివరించారు.

పరిపాలనాదక్షుడు శ్రీ జట్టి

ఉపరాష్ట్రపతి శ్రీ జట్టి దానిని జట్టి పడుతుంది, ఓరిమికి పేరెన్నికగన్న రాజకీయవేత్త.

పోటీగా బలమైనదిగా వుండే ఈయనకు ఆదరణపెరిగి పరిపాలనాదక్షులవంతువుంది. నైపుణ్యం ఏ అనుభవం పాలనాధికారి వ్యక్తిగా కర్నాటకలో పనిచేస్తారు

కర్నాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా బసవనబాగేవాడిలో 1912 పిబ్రవరి 10వ తేదీన జన్మించిన శ్రీ జట్టి బీజాపూర్, కొల్హాపూర్ లలో విద్యాభ్యాసం చేసి. లా డిగ్రీ పొందారు.

లాయరుగా కొంతకాలం ప్రాక్టీసుచేసిన తరువాత రాజకీయాలలో దిగి. మాజీ వ్యవస్థ సంస్థానమైన జమఖండిలో ప్రజా పరిషత్తుకు నాయకత్వం వహించి. సంస్థాన ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించారు.

1948 లో అప్పటి బొంబాయి రాష్ట్రంలో జమఖండి సంస్థానం విలీనం కావడంతో అప్పటి బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ బి. జి. ఖేరీకు అయన వాగ్దానాలు కార్యదర్శిగాను నాలుగు సంవత్సరాలు తరువాత ఉప ముఖ్యమంత్రిగాను నియమితులైనారు.

1962 లో అయన తిరిగి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికై సభ్యుడి. అయిన ముఖ్యమంత్రిగా తిరిగి ఎన్నికకాలేకపోయారుగాని. మరల ముఖ్యమంత్రి అయిన శ్రీ వీరలింగప్ప ముఖ్యమంత్రివర్గంలో మొదట ఆర్థిక శాఖ మంత్రిగాను, ఆ పిమ్మట ఆహార శాఖ మంత్రిగాను వున్నారు.

1967 లో మరల తిరిగి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికై సభ్యుడి ఒక సంవత్సరం అయిన వారు అయిన పుట్టప్పేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులైనారు.

నాలుగు సంవత్సరాల తరువాత అయిన ఒరిస్సా గవర్నర్‌గా నియమితులైనారు. కిందటి సంవత్సరం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ జరిగినప్పుడు శ్రీ జట్టి పెద్ద రాజకీయ దిగ్గజాన్ని ఎదుర్కొన్నవలసివచ్చింది.

ఉప రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా నియమింపబడిన తరువాత వారం రోజుల కిం అయిన గవర్నర్ పదవికి రాజీనామా చేశారు.

సెప్టెంబర్ మూడవవారంలో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ

ఉపముఖ్యమంత్రి పదవి వుండబోదని ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26— సెప్టెంబరు మూడవ వారంలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరుగనున్నది. కాని ఉప ముఖ్యమంత్రిగా ఎవరు నియమితులు కావడం లేదు. ప్రస్తుతం మంత్రివర్గ సభ్యులలో ఎవరిని తొలగించడం కాని, కొనసాగించడం కాని, వారిని మంత్రులుగా నియమించడం గాని జరుగదు.

ఈ రాత్రి ఢిల్లీనుంచి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు విలేకరులతో మాట్లాడుతూ, మంత్రివర్గ విస్తరణ గురించి తాము ఎవరితో ప్రస్తావించామని, విస్తరణ అవసరత వున్నదని అనుకూలించారని చెప్పారు.

ఉపముఖ్యమంత్రి పదవి

ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా కనిపిస్తున్న ముఖ్యమంత్రి విలేకరుల ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ, పత్రికా కథనాన్ని అమోదించని తరువాత ఉపముఖ్యమంత్రి నియామక అవకాశం లేదుకదా అని వ్యాఖ్యానించారు.

మంత్రివర్గ సభ్యుల నెవరినైనా తొలగించబోతున్నారా అని అడగగా "వాళ్ళను (మంత్రులను) ప్రశాంతంగా నిద్రపోనివ్వండి. అలాంటివేమీ వుండవు" అని అయన చెప్పారు.

కొత్తగా ఎంతమందినినియమించనున్నారన్న ప్రశ్నకు సమాధానం చెప్పడానికి అయన నిరాకరించారు.

ఢిల్లీలోవుండగా ముఖ్యమంత్రి కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ ఎస్. డి. శర్మ, రైల్వే శాఖ మంత్రి శ్రీ కె. పి. సింగ్ ప్రభృతులతో చర్చలు జరిపారు.

వారికి ప్రణామాలకు తుది రూపం ఇవ్వడానికి సెప్టెంబరు 10 వ తేదీన ఢిల్లీకి వెళ్ళనున్న ముఖ్యమంత్రి 12 వ తేదీవరకు అక్కడే వుంటారు. కనుక మంత్రివర్గంలో కొత్తగా నియమించే వారిని గురించి అయన కేంద్ర నాయకులతో అప్పుడు చర్చలు జరిపే అవకాశాలు వున్నాయి.

సాగర్ కాల్వలకు పదికోటు

నాగార్జునసాగర్ కాలువల నిర్మాణానికి ఇంకను పూర్వం ఇచ్చిన సొమ్ము కాకుండా, ఈ సంవత్సరం మరొక 10 కోట్ల రూపాయలు కేంద్రం ఇచ్చే అవకాశాలు వున్నాయని ముఖ్యమంత్రి అభిప్రాయం వెలిబుచ్చారు.

అయితే ప్రణాళికలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 100 కోట్ల రూపాయలు కేటాయించవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు.

ప్రాజెక్టును ఇటీవల సందర్శించిన కేంద్ర నిపుణుల బృందం కూడా ప్రాజెక్టుకు ఏటా ఎంత కోట్లరూపాయలు కేటాయించాలని సిఫారసు చేసిందని అయిన వెల్లడించారు. రాష్ట్రం అర్థరూపకల్పన కేంద్రం సామర్థ్యంతో వున్నట్లు కేంద్ర నాయకులతో జరిపిన చర్చలలో తాను కనుగొన్నట్టుగా అయిన చెప్పారు.

రాష్ట్రంలో పర్యాటక వసతిగృహాలను గురించి కూడా ముఖ్యమంత్రి కేంద్ర నాయకులతో చర్చలు జరిపారు.

నిత్యావసర వస్తువులు వెలికితీసే ఉద్యమం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

విజయవాడ, ఆగస్టు 27— గవర్నరు పేటలో లక్ష్మీ కాపర్ అండ్ బ్రదర్స్ సోడ్సుకు చెందిన ఒక గిడంగి మంచి 601 బస్తాలు 750 కి. పి. పి. బి కార్డుదారులకు పట్టుకుని అక్కడ గుమిగూడిన ప్రజలకు బస్తా ఒకటికి 1.50 చొప్పున విక్రయించారు

శ్రీ ఓబయ్య సెక్రటరీ పద్ధయువజన సమాఖ్య కార్యకర్తలు కర్రీ బ్యాగాడుమను కాల్చి తంచాలు, దొంగ వ్యాపారులను తరిమి తీయాలని నినాదాలు చేశారు.

పాత బస్తాలో 20 బస్తాలకు వంతదారు బస్తాకు కిలో రెండు రూపాయలకు సెగ నూనె కిలో 8 రూపాయలకు విక్రయించారు.

టి. జోగారావు మరణం

హైదరాబాద్, ఆగస్టు 22— హైదరాబాద్ మాజీ పీటలోని న్యూ గవర్నమెంటు జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ టి. జోగారావు నిన్న తెల్లవారుజామున మరణించారు. అయిన వయస్సు 59 సంవత్సరాలు.

గుంటూరు జిల్లాలో పెక్కు హైస్కూళ్ళలో శ్రీ జోగారావు పైస్థాయి టీచరుగా పని చేశారు.

గుంటూరు సమస్యలు

మంచినీటి ఎద్దడి

పారిశ్రామిక, వాణిజ్య, విద్యా, వదితర రంగాలలో మంచిపేరు గల పెద్ద పట్టణం గుంటూరు పట్టణంలో ఇరవై మూడు లక్షలకు పైగా వున్నది కాని, ఇంత మందికి సరిపడిన మంచిన

కృష్ణాజలాల నివేదికను గెజెట్‌లో ప్రకటించరాదట

కేంద్రానికి కర్ణాటక కౌన్సిల్ అభ్యర్థన

బెంగళూరు, ఆగస్టు 27—కృష్ణాజలాల ట్రిబ్యునల్ నివేదికను 'అన్యాయమైనది, వివక్షతమైనది' పేర్కొంటూ దాన్ని గెజెట్‌లో ప్రకటించవద్దని కర్ణాటక శాసన కౌన్సిల్ ఇందు ప్రభుత్వాన్ని కోరుతూ విస్తృత తీర్మానించింది. తీర్మానాన్ని ప్రతిపక్ష నాయకుడు శ్రీ రామకృష్ణ హెగ్డె ప్రతిపాదించారు.

(ట్రిబ్యునల్ నివేదికను గెజెట్‌లో ప్రకటించినప్పటి అది అమల్లోకి వస్తుంది దాని— ఇక అప్పీలుకు అవకాశం వుండదు.)

ట్రిబ్యునల్ తీర్పులనుంచి ఉపసంహరించుకుంటూ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ తీసుకున్న వైఖరిని కౌన్సిల్ ఆమోదించింది. అసెంబ్లీ ఇదివరకే ఈ తీర్మానం ఆమోదించింది.

తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ ట్రిబ్యునల్ నివేదికను రాష్ట్రానికి జరిగిన ఘోర అన్యాయంగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. అయితే దీనికి రాజకీయ కారణాలను తాను అంతకట్టలోపడలేదని పేర్కొన్నారు. కాని క్రమబద్ధమైన వాదన ఈ ట్రిబ్యునల్‌లో వున్నందున న్యాయమైన నిర్ణయాన్ని తాను ఆశించానని ముఖ్యమంత్రి చెప్పారు.

నదిలో ప్రవహించే నీటిని అందనివేసేందుకు ఒక వంత ఏర్పాటు చేయాలని మాదిరి ట్రిబ్యునల్ సూచించాలని నివేదిక తమ జారీ చేసింది. ఈ నివేదికను తర్జనభర్జన అమోదించినప్పటికీ ఆంధ్రప్రదేశ్ తిరస్కరించినందు దాని పదుకుకున్నారట. అన్నదే తమకు అన్యాయం జరుగుతోందని తాము భావించామని, ట్రిబ్యునల్ నుంచి ఈ విషయాన్ని మార్చాలన్న అభిప్రాయం కూడా చేశామని ముఖ్యమంత్రి వివరించారు.

రాష్ట్రంనకు ట్రిబ్యునల్ వెలువరించిన మార్పు లేనందున, ఈ వైఖరిని కరవన తెలియజేసే దుకు చర్చల మంచి ఉపసంహరించుకోవలసిందిగా అడ్వకేట్ జనరల్‌ను ప్రభుత్వం కోరింది అయిన చెప్పారు

రాష్ట్రం తరపు వాదనలు ప్రవేశపెట్టి పుడల్లా ట్రిబ్యునల్ అగ్రహం వ్యక్తంచేసే వ్యాఖ్యానాలు చేసేదని ఆయన అన్నారు. అయితే రాసినమాలు ఒత్తిడులు ఇందుకు వరిష్కారంకాదని ముఖ్యమంత్రి చెబుతూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రామకృష్ణ హెగ్డె సూచనను తిరస్కరించారు.

అంతకుముందు ప్రతిపక్ష నాయకుడు శ్రీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఒత్తిడి అవసరమని, ఇందుకు ప్రధానమంత్రి పూర్తి సహకారం అవ్వగలదని చెప్పారు

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్. శివప్ప ట్రిబ్యునల్ ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తున్నదని, ట్రిబ్యునల్ నివేదిక రాష్ట్రానికి రీతి అన్యాయం చేసిందని ఆరోపించారు.

శ్రీ మారేపల్లి రామచంద్రకవి శతజయంతి ఉత్సవం

అక్టోబరులో జరపడానికి విశాఖ రచయితల నిర్ణయం

విశాఖపట్నం, ఆగస్టు 27— విశాఖ రచయితల సంఘం కార్యవర్గం సభ్యులు ఈ నెల 26 వ తేదీ సాయంత్రం ఇక్కడ హిందూ రిడింగ్ రూములో సమావేశమై వచ్చే అక్టోబరు నెలలో శ్రీ మారేపల్లి రామచంద్రకవి శతజయంతి జరుపుటకు నిశ్చయించారు. ఈ సందర్భంలో ఆయనకి కొత్తగా శిలాసంగ్రహం కానీయడానికి అయిన జీవిత సంగ్రహం ప్రచురించడానికి నిర్ణయం తీసుకున్నారు.

ఈ కార్యక్రమం జయప్రదంగా జరిపించడానికి ఒక సంఘం ఏర్పాటు చేయడానికి నిశ్చయించారు

ఈ సంవత్సరం బి. ఏ. బి. కామ్, రెండవ సంవత్సరం విద్యార్థులకు ఆధునిక కవిత్వం పేర ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు "భవ్యభారత" అనే గ్రంథాన్ని పాఠ్యగ్రంథంగా నిర్ణయించారని ఇది ఆధునిక కవిత్వాన్ని వ పరిచయ రూపమ అక్కడతో హేళనచేస్తూ కించిత్తు ప్రాముఖ్యం ఏ సంకలనం అని, వ్యవహారిక భాషను నిర్వహించిన విద్యాలయ స్థాయిలో ప్రవేశ పెట్టిన ఈ తరుణంలో ఇల్లాంటి గ్రంథాన్ని పాఠ్యగ్రంథంగా నిర్ణయించడమనేది కేవలం అవమానకరమైన చర్యగానే విశ్వ రచయితల సంఘం అభిప్రాయపడుతున్నది. అందువల్ల "బోర్డ్ ఆఫ్ స్టడీస్ వారి నిర్ణయాన్ని గర్హిస్తూ ఒక తీర్మానం చేశారు ఈ ప్రతిని కాన్ని వెంటనే పాఠ్యగ్రంథాల జాబితా నుంచి తొలగించి దివ్యవాణి వారే పునర్నిర్ణయించవలసిందిగా విశ్వవిద్యాలయాధికారుల్ని కోరుటకు సమావేశంలో నిశ్చయించారు

బి. ఇడి. పరీక్షలు

అక్టోబరు 21 నుంచి ప్రారంభం

వ్యాలేజు, ఆగస్టు 27— ఆంధ్ర విశ్వవిద్యాలయం బి. ఇడి సప్లిమెంటరీ పరీక్షలు 1974 అక్టోబరు 21 వ తేదీ సోమవారం ప్రారంభం కాగలవని పరీక్షల కంట్రోలర్ ఒక ప్రకటనలో తెలియచేశారు. అభ్యర్థులు ఈనెల 31 వ తేదీలోగా దరఖాస్తులు ఫీజు చెల్లించిన చలానాలతో పాటు ఎగ్జామినేషన్ కంట్రోలర్‌కు పంపాలి 31 వ తేదీ తర్వాత వచ్చే దరఖాస్తులను అంగీకరించడం జరుగదనికూడా ఆయన పేర్కొన్నారు

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఒంగోలులో ప్రభుత్వ కార్యాలయాలకై నిర్మించిన ప్రకాశం భవనానికి ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం. మంత్రి శ్రీ చనమోలు వెంకటరావు, స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి, చీఫ్ ఇంజనీర్ శ్రీ కె. కృష్ణమోహనరావులను ఫొటోలో చూడవచ్చు

18,500 మంది రైల్వే సిబ్బందిపై క్రమశిక్షణచర్య

—లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 27—ఇటీవలి రైల్వే సమ్మెలో పాల్గొన్న రెండు లక్షల మంది ఉద్యోగుల వర్గంలో డిస్మిస్ రద్దుచేశారు. సస్పెండ్ చేసిన 8 540 మంది ఉద్యోగులను తిరిగి విధులకు చేరనీయడానికి అనుమతించారు. అలాగే ఉద్యోగాలనుంచి తొలగించిన 7,750 మంది ఉద్యోగులను తిరిగి సమాలోచన తీసుకున్నారు.

రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోకసభలో ఈ విషయం తెలియజేస్తూ, రైల్వే సమ్మెలో పాల్గొన్న మొత్తం 5 91 లక్షల మంది ఉద్యోగులలో 18500 మందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. సర్వీస్ బేసిక్ రద్దుచేసిందు వ్యక్తిగతమైన కేసులను ప్రస్తుతం పరిశీలిస్తున్నారని, ఇది క్రమంగా జరుగుతుందని అని అయన చెప్పారు.

రోజువారి జీతాల విషయం ఆయన ప్రస్తావించి, వీరిని తిరుకోవడం ప్రాథమిక సమస్య, లేక సీనియర్ వర్క్ పున్నవారే జరగుతుందని. అయితే సమ్మెలోనుంచి వెనక్కివెళ్ళిన 18500 మందిలో ఇప్పటికే పని వేల మందిని సమస్యలకి తీసుకొన్నారని శ్రీ మిశ్రా విశదంచేశారు మిగతావారిని తీసుకోవడం రైల్వే అవసరాలపట్టి ఇది గమనించి అని అన్నారు చెప్పారు.

రైల్వే సంఘాలతో చర్చలు ప్రారంభానికి తీసుకున్న చర్యలేమిటని అడిగిన శ్రీ సమర్ గుహకు సమాధానంగా శ్రీ మిశ్రా జవాబిస్తూ, గుర్తింపుకల్గిన రెండు సంఘాలు, ఎన్.సి.జి.ఆర్.ఎ.ఇ. అని.ఎస్.ఎం. రైల్వే కార్మికుల సంఘాలతో సంప్రదింపులు సౌకర్యాలు ఇచ్చారని పున్నాయని. వారు ఏ సమస్యలనైనా రైల్వే కార్యనిర్వాహకి లేవన్నారని అయన చెప్పారు.

జార్జ్ ఎఫ్ వాల్టర్ కమిషన్, కేసర్ దీర్ఘకాలం సంబంధించి ఉద్యోగుల కోర్కెలను రైల్వే శాఖ అంగీకరించింది. రక్షణ శాఖ తన ఉద్యోగులకు ఈ విషయమే ఏ ఏదికి అమలు రిందిందో తెలుసుకుంటున్నదని రైల్వే శాఖ ఉప మంత్రి మహమ్మద్ షఫీ ఖురేషి చెప్పారు.

రక్షణ శాఖ ఇప్పటికే హైకోర్టు జడ్జి చైర్మన్‌గా కాసిపిశేషన్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు మీలించిందనీ, రైల్వే శాఖ తీసుకుంటున్న చర్య ఏమిటని ప్రశ్న ఎస్.ఎం. బెనర్జీ అడగకముందు తెలుపుకోగోరాడు.

తక్కువ, ఎక్కువ తరగతుల ఉద్యోగుల జీతాలలో వ్యత్యాసం 1947-48 లో 54 5 శాతం వుండగా, అది ఇప్పుడు 14.04కు తగ్గిపోయిందని శ్రీ ఖురేషి శ్రీ వి. వి. నాయక్‌కు చెప్పారు.

వ్యవసాయంనుంచి ప్రత్యక్ష పన్నుల ఆదాయం తగ్గుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 27— జాతీయ ఆదాయానికి వ్యవసాయ రంగంనుంచి ప్రత్యక్ష పన్నుల ఆదాయం 1970-71 లో 39 శాతం నుంచి 32 శాతానికి తగ్గిపోయింది.

1970-71 లో ఆదాయం 39 శాతం వుండగా 1972-73 లో 32 శాతం వుంది.

ఆత్యయిక పరిస్థితి కొనసాగింపు

లోకసభలో విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 27—ఆత్యయిక పరిస్థితి కొనసాగింపు తప్పనిసరిదన్నదని విరుద్ధమని పేర్కొంటూ, ఈ విషయమై పత్యేకమే తర్కబద్ధగల లోకసభలో ప్రతిపక్ష సభ్యులు నేడు కోరారు.

ఈ సమస్యను లేవనెత్తిన సంస్థా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా ప్రసంగిస్తూ, 1971 లో విదేశీ దురాక్రమణ సమయంలో ఆత్యవసర పరిస్థితి ప్రకటించారని, అలాంటి ప్రమాదమేదీ ప్రస్తుతం లేనందున, దీనిని కొనసాగించడంలో అర్థంలేదు అయన వాదించారు.

శ్రీ మిశ్రా వాదనను ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ శ్రీ మధులిమాయే, శ్రీ అటల్ బిహారీ వాజపాయి, శ్రీ ఎస్. ఎం. బెనర్జీ సమర్థించారు.

స్పీకరు శ్రీ థిలాన్ దీనిపై మాట్లాడుతూ పరిస్థితి ప్రస్తావించడం జరిగినందున, ప్రజాస్వామ్య దీనిపై దృష్టి పెట్టకుండుటందని, అన్ని జరగవలసి తమకేమీ అభ్యంతరంలేదని అన్నారు.

అస్సాంలో వరదలవల్ల రైల్వేలకు 19 కోట్లు నష్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 27— అస్సాంలో ఇటీవల వచ్చిన వరదలవల్ల రైల్వేలకు 19 కోట్ల రూపాయల నష్టం వాటిలినట్టు రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోకసభలో తెలియజేశారు. రైల్వే లైన్ల మరమత్తులకు తీసుకున్న చర్యలు చేపట్టినట్టు అయన చెప్పారు. వరదలవల్ల రైల్వే సర్వీసులు దెబ్బతిన్న రాష్ట్రాలలో ప్రత్యామ్నాయంగా కొత్తరూట్లు గురించి ఆలోచించడం క్రమక్రమ కొరత దృష్ట్యా సాధ్యంకాదని అయన శ్రీ తరుణ్ గంగూలీకి చెప్పారు.

పచ్చే నెలలో సముద్రంలో తిరిగి నూనె త్రవ్వకాలు

వాతావరణ పరిస్థితులు మూలంగా బొంబాయి హై ప్రాంతంలో ఎని పిలిపివేసిన "సాగర్ సామ్రాట్" అనే సముద్రంలో నూనె విక్షేపాలను తవ్వి వెలికితీసే రిగ్ వచ్చే నెల మధ్యలో తిరిగి అదే ప్రాంతంలో రెండవచోట పని ప్రారంభిస్తుందని నేడు లోకసభలో తెలిపారు.

ఎరువుల వినియోగదారులకు ప్రభుత్వం హెచ్చరిక

1974-75 ఖరీఫ్ సీజనలో రాష్ట్రాలకు తగినంత ఎరువుల సరఫరా జరుగుతుందని లోకసభలో నేడు విశిత పూర్వక సమాధానంలో హామీ ఇచ్చారు అయితే ఈ ఏడాది రాబి సీజన్‌లో 35 శాతం ఎరువుల కొరత వుండవచ్చునని వివరించారు. ఎరువుల వినియోగదారులకు ప్రభుత్వం హెచ్చరించింది.

రైల్వే ఉద్యోగుల వేతన వ్యత్యాసాలు

రైల్వే ఉద్యోగులలో క్రింది తరగతి, ఉన్నతాధికారులమధ్య వేతనాల విస్తృతిలో గల వ్యత్యాసాన్ని మరింత తగ్గించడానికి కృషిచేసినట్టు లోకసభలో రైల్వే డిప్యూటీ మంత్రి మహమ్మద్ షఫీ ఖురేషి శ్రీ వి. వి. నాయక్‌కు చెప్పారు.

ఇండియా-కమ్యూనిస్టు దేశాలమధ్య వాణిజ్యం

ఇండియాకు, తూర్పు యూరప్ దేశాలకు మధ్య జరుగుతున్న వాణిజ్యం క్రమక్రమంగా పెరుగుతున్నదని, 1968లో అది 467 కోట్లు కాగా 1973లో 700 కోట్లయిందని రాజ్యసభలో డిప్యూటీ వాణిజ్య మంత్రి శ్రీ ఎ. సి. జార్జ్ తెలియజేశారు.

పెట్రోల్ అన్వేషణకు అణు పరీక్షలు

అమెరికా రష్యాలు జరిపిన అణు పరీక్షల పరిజ్ఞానాన్ని పెట్రోల్, సహజవాయువు కనిపెడుతూ పరిశీలిస్తున్నవి. ఆ రెండు దేశాలు అణుపరీక్షల ద్వారా పెట్రోలు, సహజ వాయువులను వెలికితీస్తున్నాయి. లోకసభలో పెట్రోలియం రసాయనాల శాఖ సహాయ మంత్రి ఈ విషయం చెప్పారు అయితే, ఈ పద్ధతి ఆర్థికంగా ఎంతవరకు అవలంబనయోగ్యమో తెలియదని అయన తెలిపారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ నిర్వహణపై దర్యాప్తుకు మంత్రి తిరస్కృతి

ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో కుంభకోణాలు తొలగించడానికి ఆ సంస్థ వ్యవహారాలపై దర్యాప్తుచేయాలన్న విజ్ఞప్తిని నేడు రాజ్యసభలో పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ తిరస్కరించారు.

అక్టోబరు 2న కాశ్మీరులో కొత్త మంత్రివర్గం వార్తలు

సయ్యద్ మీర్ ఖాసిం ఖండన

శ్రీనగర్, ఆగస్టు 27— అక్టోబరు రెండున రాష్ట్రంలో కొత్త మంత్రివర్గం ఏర్పడనున్నదన్న వార్తలను ఊహాగానాలుగా కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సయ్యద్ మీర్ ఖాసిం అభివర్ణించారు.

రాజ్‌పథంలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రి తాను లేక షేక్ అబ్దుల్లా లేక మరెవరు నాలాగ సమగ్ర కృషి ద్వారా మాత్రమే రాష్ట్రం పెక్కు ఇడుకు తనాన్ని తొలగించ వీలుపడుతుందని అయన వ్యక్తంచేశారు.

గాంధీ జయంతి రోజున తాను పదవిని షేక్ అబ్దుల్లాకు అప్పగించి తప్పుకొనున్నట్టు వచ్చినవార్తలు ప్రజలలో గందరగోళం మాత్రమే సృష్టించగలవని శ్రీఖాసిం పేర్కొన్నారు

కాశ్మీర్ ప్రజలపట్ల పాకిస్తాన్ ప్రధాని శ్రీ భుట్టో వెలుబుచ్చుతున్న ఆందోళన ఈ రాష్ట్రాన్ని వశపరచుకోవడానికి వెన్నున్న పథకంలో భాగమేనని ఈ సందర్భంగా అయన చెప్పారు

రాష్ట్రం విభజన ప్రసక్తి లేదు

జమ్ము, ఆగస్టు 27— కాశ్మీర్ నుంచి జమ్మూను విడదీసే అలోచన అసంబద్ధమైనదిగా పి. వి. సి. ప్రెసిడెంట్ మహమ్మద్ అయూబ్‌ఖాన్ పేర్కొన్నారు.

జమ్ము ప్రజలు ఈ ప్రయత్నాన్ని ప్రతిఘటించగలరని, రాష్ట్రం ఐక్యతను ఎన్ని కష్టాలకైనా ఓర్చి కాపాడుకోవడం జరుగుతుందని అయన దోడాలో కాంగ్రెస్ ప్రతినిధి బృందం ప్రసంగించారు.

షేక్ అబ్దుల్లా విజ్ఞప్తి

శ్రీనగర్, ఆగస్టు 27— రాష్ట్రంలోని మూడు ప్రాంతాలు కాశ్మీర్, జమ్ము, లద్దాఖ్ ఐకమత్యంతో వుండాలనే కాంక్షతో పనిచేయాలని లద్దాఖ్ ప్రజలకు షేక్ అబ్దుల్లా విజ్ఞప్తి చేశారు.

కార్గిల్‌లో అయన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, మూడు ప్రాంతాలకు ఉమ్మడిగా వున్న సమస్యల పరిష్కారానికి ఇట్టి సమైక్య కృషి అవసరమని అయన అన్నారు.

ఈఏడాది 139 లక్షల టన్నుల ముడిపెట్రోల్ దిగుమతి

ప్రస్తుత సంక్షోభాన్ని అధిగమించవచ్చునని అధికారవర్గాల ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 27—ముడిపెట్రోల్ పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతికి ఈ ఏడాది విదేశ మారక ద్రవ్యం ఇవ్వగలదు అనుకున్నదంతకంటే తక్కువ అవుతుందని, పెట్రోలియం మంత్రిత్వ శాఖ అనుసరిస్తున్న పొదుపు చర్యలవల్ల పెట్రోల్ సంక్షోభాన్ని అధిగమించగలమన్న ఆశాభావం వ్యక్తమవుతున్నది

ఈ ఏడాది దిగుమతి చేసుకొనే ముడిపెట్రోల్ కడచిన ఏడాది దిగుమతి చేసుకొన్న దాని కంటె కేవలం మాత్రంగానే తగ్గుతుందని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది. 1973 లో ముడిపెట్రోల్ దిగుమతులు 141 లక్షల టన్నులుకాగా 1974 లో దిగుమతులు 139 లక్షల టన్నుల మేరకు వుండగలవని ఆ వర్గాలవారు చెప్పారు.

ముడి పెట్రోల్ దిగుమతికి కేటాయించిన 838 కోట్లు 131 లక్షల టన్నుల దిగుమతికి మాత్రమే సరిపోగలదని, అయితే ప్రస్తుత సంవత్సరంలో మరి ఎనిమిది లక్షల టన్నుల ముడి పెట్రోల్ దిగుమతికి విదేశ మారకద్రవ్యాన్ని పెట్రోలియం శాఖ సంపాదించగలిగిందని తెలుస్తున్నది. ఇదిగాకుండా పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతికి మరి 364 కోట్ల మేరకు విదేశమారక ద్రవ్యాన్ని కేటాయించారు. అంటే మొత్తం 1120 కోట్ల మేరకు విదేశమారకద్రవ్యం ముడి పెట్రోల్, పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతికి కేటాయించడం జరిగిందని ఆ వర్గాలవారు వివరించారు.

హ్యూస్ ఆయిల్ దిగుమతులను తగ్గించి దాని కేటాయించిన విదేశ మారక ద్రవ్యాన్ని మరి అయిదు లక్షల టన్నుల ముడి పెట్రోల్ దిగుమతికి కేటాయిస్తారు.

ప్రస్తుతం దేశం 20 లక్షల టన్నుల హర్సెస్ ఆయిల్‌ను దిగుమతి చేసుకొంటున్నది. ఇదిగాక దేశంలో 28 లక్షల టన్నుల ముడి పెట్రోల్ ఉత్పత్తి జరుగుతున్నది.

రాష్ట్రపతి ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ నుంచి అత్యధికంగా ఓట్లు పోలు

హైదరాబాద్, ఆగస్టు 27— ఇటీవల జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ నుంచి అత్యధికంగా ఓట్లు పోలయ్యాయని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అలి అహ్మద్ మొదలు వందరిగురాలు అని ఒక విలేకరి ప్రశ్నించగా, రాష్ట్రపతి పదవిని నిలబెట్టి అత్యధికంగా ఓట్లున్నది రాష్ట్రం మనదేనని ముఖ్యమంత్రి చెప్పారు.

వచ్చేనెల ఢిల్లీ వెళ్ళినప్పుడు తాను రాష్ట్రపతిని కలుసుకొనగలనని అయన చెప్పారు.

రాష్ట్రపతి ప్రధాని రాకను గురించి ప్రస్తావిస్తూ ఈ విషయంలో ఉపదేశం చెప్పలేదని అన్నారు. "మన రాష్ట్రంలో ఇటీవల వర్షాలు ఎడతెరిపిలేకుండా ఆహారధాన్యాల పరిస్థితి బాగానే వుంది" అని ఆయన అన్నారు.

పోలీసులతో పర్షణలో ఒక సర్వలెట్ మృతి

హైదరాబాద్, ఆగస్టు 27— జమ్ము జిల్లా పాల్వంత సమీపంలో బంగారుపాలు అనేచోట జరిగిన ఒక సంఘర్షణలో సర్వలెట్ మరణించినట్టు పోలీసులు చెప్పారు అతడు నుంచి ఒక ఎస్.బి. ఎమ్. ఎల్. తుపాకి, కాట్రిడ్జ్, ఉగ్రవాద సాహిత్యం స్వాధీనం చేసుకొన్నట్టు తాజా పోలీసులు చెప్పారు. అలాగే మరణించిన వ్యక్తి పేరు పోలీసులు వెలయజేయలేదు.

ఖద్దరు ఉత్పత్తి ఆవశ్యకత

శ్రీ రామచంద్రన్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27— గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పెరగడానికి కోసమానికోసారి, మహాత్మా గాంధి ఆశయసిద్ధికి కూడా ఖాది ఉత్పత్తి అత్యవసరమని అఖిలభారత ఖాది గ్రామీణ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. రామచంద్రన్ ఇటీవల ఇక్కడ చెప్పారు

ఆంధ్రప్రదేశ్ ఖాది, గ్రామీణ పరిశ్రమల బోర్డు జరిపిన సమావేశంలో ఆయన ప్రసంగించారు.

బోర్డు చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి సభకు అధ్యక్షత వహించారు

గాంధీజీనుంచి వారసత్వంగా ఖాదీ మనకు సంక్రమించింది. ఖాదీని విస్మరించడ్డయితే, గాంధీజీకూడా విస్మరణకు గురిపోగలరని శ్రీ రామచంద్రన్ అన్నారు. ఖాదీ అభివృద్ధికి, క్రిదాంతకులలో పనిచేయవలసిందిగా ఉద్యోగులను అయన కోరారు.

రాష్ట్రంలో ఖాదీయూనిట్ల పని తీరు పట్ల అయన సంతృప్తి వ్యక్తంచేశారు. మెట్టపల్లి, తుని యూనిట్లు తక్కువగా పని చేస్తున్నాయని అయన ప్రకటించారు. శ్రీ రామచంద్రన్ రాష్ట్రంలో 13 రోజుల పాటు పర్యటించి అయా విభాగాలను సందర్శించారు.

బోర్డు ఉద్యోగులు స్వయంగా ఖాదీ ధరించి ప్రజలలో కూడా ఖాదీని ధరించాలన్న కృషిచేయాలని, కలిగించాలని అయన విజ్ఞప్తి చేశారు.

దరిసి తాలూకాలో అనావృష్టి పరిస్థితి

శాసనసభ్యుడు శ్రీ పి. రాజగోపాలరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 27— ప్రకాశం జిల్లా దరిసి తాలూకాలో వర్షాలు లేనందున ఇంతవరకు పంటలు పూర్తిగా వేయలేని స్థితిలో వున్నాయి. తాలూకాలో పశువులకు మేత లేదు. రైతులు బాధలకు పేదప్రజలకు పనులు లేవని శాసనసభ్యుడు శ్రీ డి. రాజగోపాలరెడ్డి ఒక ప్రకటన చేశారు.

తాలూకాలో ప్రజానీకానికి తిండిగింజల కొరత ఏర్పడినందువల్ల ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. అందువల్ల ప్రభుత్వం చొరవతీసుకోవలసిందిగా అయన కోరారు

తాలూకాలో ఉర్దేడు, వరదూర గంగవరము, అనంతపాలెం, గంగదేవిపల్లి మొదలగు గ్రామాలలోని నీటి వనరులను తీర్చుటకు గొట్టపు బావులు త్రవ్వించాలని కోరారు.

నల్గొండ జిల్లాలో అధికార భాషగా తెలుగు వాడకం

శ్రీ వావిలాల చర్చలు

నల్గొండ, ఆగస్టు 27— అధికార భాషా సంఘం అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఇటీవల ఇక్కడకు వచ్చారు. జిల్లా, తాలూకా స్థాయిలో తెలుగు వినియోగాన్ని గురించి అయన అధికారులతో చర్చించారు.

ఇన్‌చార్జ్ కలెక్టరు శ్రీ యు. నారాయణరావు అధ్యక్షతన స్వాగతం పలుకుతూ, పిల్ అధికారులు, రెవిన్యూశాఖలో ఇప్పటికే తెలుగును ప్రవేశపెట్టామని చెప్పారు.

అధికారులతో కలెక్టరు చర్చలు

రాష్ట్రపతిపట్టి బుధవారం విశాఖపట్నం చేసేందుకు, పిల్ అధికారులు, జిల్లాఅధికారులు కృషిచేయాలని ఇటీవల జరిగిన అధికారుల సమావేశంలో ఇన్‌చార్జి కలెక్టరు శ్రీ యు. నారాయణరావు కోరారు. జిల్లా అధ్యక్షుడు 20 లక్షలు పోగుచేసేందుకు అన్ని శాఖలు పనులన్నీ కృషి జరపాలని అయిన విజ్ఞప్తి చేశారు.

"కల్తీ నిరోధానికి పాలనాయంత్రాంగాన్ని పూర్తిగా మార్చాలి"

విశాఖపట్నం పత్రికల సంఘం అధ్యక్షుని సూచన

విశాఖపట్నం, ఆగస్టు 27— పరిపాలనా యంత్రాంగాన్ని పూర్తిగా మార్చకుండా కల్తీని నిరోధించడం సాధ్యం కాదని తాము భావిస్తున్నట్టు విశాఖపట్నం పత్రికల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. కామేశ్వరరావు మీడియా ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

ఉద్యోగులు అమాయకులను బాధలకు గురిచేసే విజ్ఞప్తిని దొంగలను అంటే ఉత్పత్తిదారులను వదిలివేస్తున్నారని అయన పేర్కొన్నారు.

కల్తీ వస్తువులు, తక్కువ ప్రమాణం గల వస్తువులను మధ్యగల వారతమ్యాన్ని స్పష్టం చేయాలని అయన కోరారు.

కల్తీలేని వస్తువులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూపర్ బజార్ల ద్వారా, సహకార సంస్థలద్వారా ఎందుకు విక్రయించరాదు అని అయన ప్రశ్నించారు.

ఆస్పత్రులు, రైల్వేలు, పైపులు, లెక్కి స్టేషన్ హాస్టల్స్‌లో ఇస్తున్న ఆహారపదార్థాలు కల్తీలేనివేనా అని అయన ప్రశ్నించారు.

పెద్ద చేపలను విడిచిపెట్టి కల్తీవస్తువులను విక్రయిస్తున్నందుకు కేవలం హోటల్ యజమానులను, చిల్లర దుకాణదారులను మాత్రమే శిక్షించడం తగదని శ్రీ కామేశ్వరరావు ఆ ప్రకటనలో తెలియచేశారు.

అమలాపురంలో అధిక ధరల వ్యతిరేక ప్రదర్శనలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, ఆగస్టు 27— అధిక ధరలను నిరసనగా సి.పి.ఐ. సి.పి.ఎం. రివిజనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల ఇక్కడ ఊరేగింపు జరిపారు

నియోజకవర్గంలో రూపాయి పదిహేను పైసలకు అమ్మాలని, ప్రతిగ్రామంలో చౌకడిపోలు ఏర్పాటు చేయాలని వీధి నినాదాలు చేశారు. ఆర్.డి.ఓ.కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు మాజీ శాసన సభ్యుడు శ్రీ బి. వి. రమణయ్య అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు సూర్యప్రకాశ్ నారాయణ, ఉప్పులూరి సుబ్బారావు, సి.హెచ్. కృష్ణమూర్తి, కె. వి. రామారావులు మాట్లాడారు. ప్రసంగించారు.

ఆర్.పి.ఐ. నిరసనవారం

అధికధరలకు నిరసనగా రిపబ్లికన్ పార్టీ నిరసనవారం జరుపుతున్నది ఈ సందర్భంగా ముమ్మిడివరం, రావులపాలెం, గంగిరెడ్డి పాలెం జరిపిన సభలలో ప్రజలు వినతి పత్రాలు సమర్పించినట్లు ఆర్.పి.ఐ. జిల్లా కార్యదర్శి శ్రీ ఏ. వాడ్రేవ్ తెలిపారు.

సిరిపల్లి పాఠశాలకు నూతన భవనం

ముమ్మిడివరం పంచాయతీ సమితిలోని సిరిపల్లి గ్రామం పాఠశాలకు 11293 రూపాయలతో కొత్తగానిర్మించిన భవనానికి శాసన సభ్యుడు శ్రీ కుడుపూడి ప్రభాకరరావు ప్రారంభోత్సవం చేశారు జె.బి.ఆర్. కర్మ అధ్యక్షత వహించారు, సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్.వి. చిరంజీవిబాబు వి. డి. ఓ. శ్రీ ఎస్. రామచంద్ర సర్పంచ్ శ్రీ వై. రామస్వామి ఈ సందర్భంగా ప్రసంగించారు. తొలుత శ్రీ వి. జగన్నాథరావు అహూతులకు స్వాగతం పలికి, వివేదికి సమర్పించారు.

ఫుట్‌బాల్ పోటీలు

ఇక్కడి జిల్లా పరిషత్ హైస్కూలులో జరిగిన మేలం మార్కం స్మారక ఫుట్‌బాల్ పోటీలలో మేలం సూర్యం స్మారక క్లబ్ టీములు చాంపియన్‌షిప్ లభించింది

జరిపిన బుధవారం బహుమతి ప్రదానోత్సవం జరిగింది మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. రెడ్డివాయుడు పరిశీలకుడ్డత వహించారు కాకినాడ సభ్యుడు శ్రీ కుడుపూడి ప్రభాకరరావు బహుమతులు పంచిపెట్టారు.

కాకినాడ సెయింట్ క్లబ్‌కు చెందిన ఆటగాడు శంకరిమ ఈ పరిలో పాల్గొనిందారు టోర్నమెంట్స్ కార్యదర్శి శ్రీ వి. కృష్ణమూర్తి వివేదిక సమర్పించారు. శ్రీ దిట్టా రామమూర్తి, శ్రీ బాలరాజు ప్రభృతులు ప్రసంగించారు

పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు

అస్సాంలో వరదలవల్ల రైల్వేలకు 19 కోట్లు నష్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 27— అస్సాంలో ఇటీవల వచ్చిన వరదలవల్ల రైల్వేలకు 19 కోట్ల రూపాయల నష్టం వాటిలినట్టు రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోకసభలో తెలియజేశారు. రైల్వే లైన్ల మరమత్తులకు తీసుకున్న చర్యలు చేపట్టినట్టు అయన చెప్పారు. వరదలవల్ల రైల్వే సర్వీసులు దెబ్బతిన్న రాష్ట్రాలలో ప్రత్యామ్నాయంగా కొత్తరూట్లు

శ్రీ ఎం. ఆర్. పాయ్ రాజీనామా

వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ పదవికి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27— వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీ ఎం. ఆర్. పాయ్ రాజీనామా చేశారు. ఢిల్లీ అయిన శ్రీ వి. కె. రామాస్థానంలో ఆరోగ్యశాఖ కార్యదర్శిగా శ్రీ పాయ్‌ని నియమించే అవకాశాలున్నాయి.

మిస్టర్ డెవలప్‌మెంట్ కాన్సెప్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. కె. కృష్ణమూర్తి కొత్త వైస్ చాన్సలర్‌గా ఎన్నికయితే నూతనపథకాలు వస్తాయి

తండ్రిచే తనయుని హత్య

బొంబాయి, ఆగస్టు 27— మైనర్ తరగతి బొంబాయిలోని మాహిమ్‌లో ఎనిమిదేండ్ల వయస్సుగల ఒక బాలుని అతని తండ్రి కత్తితో పొడిచి చంపిన భారతణ ఉదంతం తెలియవచ్చింది

దెంబమిసీ డేయిల్ వీధిలో అతడు తన భార్యతో ఇంటి వ్యవహారాల్లో తగాదాగా ఉన్నాడు. తండ్రి తన తో పొడిచినట్టు, ఆ యువకుడు వెంటనే మరణించినట్టు పోలీసులు చెప్పారు. హంతకుని అరెస్టుచేశారు

సంగ్రహ వార్తలు

సౌదీ అరేబియాకు భారత ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, ఆగస్టు 27— సౌదీ అరేబియాలోని 450 వేల ఉన్నుల ముడి పెట్రోల్ దిగుమతి చేసుకొనే విషయమై సౌదీ అరేబియా ప్రభుత్వ సంస్థతో చర్చలు జరుపడానికి భారత ప్రతినిధివర్గం సెప్టెంబర్ ఒకటవ తేదీ రియాద్ వెళుతుంది ఆ వర్గ ప్రతినిధులకు పెట్రోలియం కెమికల్స్ శాఖ కార్యదర్శి శ్రీ వి. కె. దాసే నాయకత్వం వహిస్తారు

ఇండిస్ట్రియల్ వాల్యూలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27— ఇండస్ట్రియల్ వాల్యూలను లెక్కించడానికి ఎనుకొని రావాలని భారత ప్రభుత్వం తన ఉద్యోగులకు ఆదేశించింది

ప్రభుత్వ స్థిరం ఎకౌంటు వాల్యూలు ఉత్పత్తిచేస్తున్న లేదా అమ్మకం చేయనున్న వస్తువులు అక్టోబర్ 31 వ తేదీలోగా ప్రభుత్వ నుంచి పేర్కొనబడి పొందవలసి వుంటుంది

కొల్హాపూర్‌లో 1700 మంది సత్యాగ్రహుల అరెస్టు

కొల్హాపూర్, ఆగస్టు 27— పోలీసులు ఆదివారం ప్రాంతంలో మహిమ్‌లో ఎనిమిదేండ్ల వయస్సుగల ఒక బాలుని అతని తండ్రి కత్తితో పొడిచి చంపిన భారతణ ఉదంతం తెలియవచ్చింది

దెంబమిసీ డేయిల్ వీధిలో అతడు తన భార్యతో ఇంటి వ్యవహారాల్లో తగాదాగా ఉన్నాడు. తండ్రి తన తో పొడిచినట్టు, ఆ యువకుడు వెంటనే మరణించినట్టు పోలీసులు చెప్పారు. హంతకుని అరెస్టుచేశారు

గ్రామాలకు చెందిన 1700 మంది సత్యాగ్రహులు అరెస్టు అయినారు.

అక్టోబర్ రెండవ తేదీన లక్నోలో విద్యార్థుల ప్రదర్శన

లక్నో, ఆగస్టు 27— మహాత్మా గాంధీ జన్మదినమైన అక్టోబర్ రెండవ తేదీన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ భవనం ముందు విద్యార్థులు ప్రదర్శన జరుపుతారని సమాచారం. శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిర్వహించిన ఒక బహిరంగ సభలో విద్యార్థి నాయకుడు ఎలాటిం వాడు

29 వ తేదీన భారతీయ లోక్‌దళ్‌కు ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 27— కొత్తగా ఎన్నికైన భారతీయ లోక్‌దళ్‌కు 29 వ తేదీన ప్రారంభోత్సవం చేయనున్నట్టు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో ఎడు పార్టీలు— బి. కె. డి., ఎస్. ఎస్. పి., వ్యవస్థాగత లోక్‌దళ్, హరిజన సంఘర్షణ సమితి (హరియానా), ఇండిపెండెంట్ కాంగ్రెస్, భారతీయ జనసంఘ్, ఎస్. పి. మొదలయినవి

కాంచనసింగ్‌కు నాలుగేండ్ల జైలుశిక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 27— కడచిన మార్చిలో తీహార్ జైలు నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించిన ఇటీవల ఉరితీయబడిన ఆనంద్ మార్గ్ నాయకుడు కాంచనసింగ్ పోలీసులకు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ నాలుగేండ్ల జైలుశిక్ష విధించారు. రాజీవ్ గాంధీ అనే పేరుతో కాంచనసింగ్ పై అయిదారు తప్పుడు కేసులు పెట్టారు.

జెంషెడ్‌పూర్ జర్నలిస్టు హత్య కేసు

పాట్నా, ఆగస్టు 27— ఈనెలారంభంలో జరిగిన జెంషెడ్‌పూర్ జర్నలిస్టు హత్య వైదిక హత్యలలోనే ముఖ్యమైనదని యూనియన్ స్మగ్లర్స్ తరఫున బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార విభాగం కార్యదర్శి శ్రీ భరద్వాజ నెల్లడించారు.

రెండు లక్షల విలువగల మందుల పట్టివేత

పాట్నా, ఆగస్టు 27— పాటియాలా సిటీ ప్రాంతంలో నిన్న ఒక వ్యాపారి నుంచి రెండు లక్షల రూపాయల విలువగల ప్రాణరక్షక మందులను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. పట్టుబడిన ఆహారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు ఏటీ ఎడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీ రహమాన్ వెల్లడించారు.

పశ్చిమ బెంగాల్‌లో బీహార్ "డే"

కలకత్తా, ఆగస్టు 27— ఎత్తివేసిన పశ్చిమ బెంగాల్‌లో సెప్టెంబర్ 25 న "బీహార్ డే" జరపడానికి నిన్న అయిదు పార్టీలు— సంస్థా కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సోషలిస్టు పార్టీ, ఇండియన్ కాంగ్రెస్, జనసంఘ్— పశ్చిమబెంగాల్ నిర్ణయించినట్టు సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ పి. పి. పేస్ చెప్పారు

నాగభూమి శాంతి మహాసభ

కోహిమా, ఆగస్టు 27— నాగ భూమి శాంతిమహాసభలో పాల్గొనడానికి నాగభూమిలోని ప్రధాన కొండ జాతులకు చెందిన 100 మంది ప్రతినిధులు నిన్న ఇక్కడకు వచ్చారు.

యూనివర్శిటీ ఉద్యోగుల ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 27— విశ్వవిద్యాలయ డిపార్టుమెంటు ఉద్యోగులు తమ జీతాలు పెంచడానికి ఆందోళన చేస్తున్నారు. ఆయన ఇప్పటికే ఒక నిర్ణయం అమలుకు ఆదేశించారు

ఢిల్లీ యూనివర్శిటీ ఉద్యోగుల సమస్యలు అన్నీ పరిష్కరించడానికి ఆదివారం అఖిలభారత ఉద్యోగుల సమాఖ్య తమ కార్యదర్శి నిన్న ఎత్తిచూపింది.

కలకత్తా సమీపంలో పోలీసు కాల్పులు: ఒకని మృతి

కలకత్తా, ఆగస్టు 27— ఇక్కడకు 14 కిలోమీటర్ దూరంలో వున్న కొన్నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన పోలీసు కాల్పులలో ఒకరు మరణించినట్టు పోలీసు వర్గాలవారు చెప్పారు.

చిలీలో పెద్దఎత్తున అరెస్టులు

బ్యూనస్ ఐరిస్, ఆగస్టు 27— గత వారం రోజులలో ఇక్కడి అధికారులు 800 మందిని సమావేశాలు నిర్వహించడానికి ఉత్తర ఎత్తారి ప్రాంతానికి పంపుతున్నట్టు నిన్న ఇక్కడి అధికారులు చెప్పారు. వీరిలో పరిస్థితులకు, వారివద్ద ఆయుధాలు, ఉగ్రవాద సాహిత్యం కూడా కలదని ఈ అరెస్టులను సమర్థించారు. మేజర్ గుస్తావో గాలో చెప్పారు.

బియ్యం ఉత్పత్తి తగ్గే సూచన

వాషింగ్టన్, ఆగస్టు 27— అమెరికాలో పెద్ద ప్రాంతాలలో వరాలు పరిగణనకు కారణంగా 1974-75 లో ప్రపంచంలో బియ్యం ఉత్పత్తి 1973-74 కంటే కొన్ని కోటలు తగ్గవచ్చునని అమెరికా వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు.

ఇటీవల వారాలలో ఇండియాలో వర్షం పరిస్థితి మెరుగుపడినప్పటికీ, మొత్తంమీద వరాలు తక్కువేనని. ఈ ఎడారి ఇండియాలో బియ్యం ఉత్పత్తి 20 లక్షటన్నులు తగ్గగలదని ఆ ప్రకటనలో తెలియజేశారు.

"రిచర్డ్ నిక్సన్‌ను ప్రాసిక్యూట్ చేయాలి"

వాషింగ్టన్, ఆగస్టు 27— వాటర్‌గేట్ ఉదంతంలో వ్యయానికి అవరోధం కల్పించి నందుకు రిచర్డ్ నిక్సన్‌కు ప్రాసిక్యూట్ చేయాలని తాను భావిస్తున్నట్టు సెనేట్ వాటర్‌గేట్ కమిటీ ప్రధాన న్యాయవాది సాయిదాస్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఛార్లెస్ లిండ్‌బెర్గ్ మృతి

హోనోలులు, ఆగస్టు 27— 1925 లో అంటార్కటికా మీదుగా ఒక్కడే విమానంలో వెళ్ళిన ఛార్లెస్ లిండ్‌బెర్గ్ నిన్న మాయి దీవిలో మరణించారు.

అణ్వాస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం

జనీవా, ఆగస్టు 27— 1970 మార్చి నుంచి అమలులోవున్న అణ్వాస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలు వచ్చే మార్చిలో సమావేశమై ఆ ఒప్పందాన్ని గురించి పునఃపరిశీలిస్తాయి.

కాన్సర్ చికిత్సకు అధునాతన సాధనం

హైదరాబాద్ ఆస్పత్రికి బ్రిటిష్ ప్రభుత్వం బహుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27— గ్యాస్ యంత్రం కాన్సర్ చికిత్సకు వినియోగించే అధునాతనమైనదీ, అపరాతన పరికరాన్ని ఇక్కడి కాన్సర్ హాస్పిటల్‌లో ఈ ఏడాది అక్టోబర్‌లో అమర్చనున్నారు. దేశంలో మొదటిసారి ఈ పరికరమైన పరికరాలలో ఇదొకటి.

ఆరోగ్య మంత్రిత్వశాఖ శ్రీ కె. రాజమణి ఈ విషయాన్ని నేడిక్కడి విలేకరులకు తెలియజేస్తూ కెథెటాన్ అనే ఈ పరికరం ఖరీదు ఎనిమిది లక్షల రూపాయలని దీనిని బ్రిటిష్ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని చెప్పారు.

కోబాల్ట్ యూనిట్

అయిదు లక్షల రూపాయలు ఖరీదు చేసే ఒక కోబాల్ట్ యూనిట్‌ను ఈ సంవత్సరం అక్టోబర్‌లో ఏరంగాంధి మెమోరియల్ హాస్పిటల్‌లో యివ్వడం జరుగుతుందని దాసరి వాసిం గ్టన్ శ్రీ ఒక సంవత్సరంగా ఇచ్చిందని శ్రీ రామ మరి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ కాన్సర్ స్పెషలిస్టు డాక్టర్ ఎహ్మద్ అలీ ప్రేరణతోనే ఇండియాకు ఈ సాధన సహకారం లభించిందని అన్నారు. ఆయన ఇప్పటికే ఆ దిశలో ప్రయత్నం ఆరోగ్య సంస్థలు ఏర్పాటు చేస్తున్నారు

ఉస్మానియా అలీ నేడిక్కడ సదస్సు జరుగుతోంది. ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ రామ, ఆరోగ్య, వైద్య శాఖల అధికారులతో చర్చలు జరిపారు. రాష్ట్రం లోను, దేశంలోను కాన్సర్ కేసులలో గ్యాస్ట్రియంలో కాన్సర్ ఎక్కువగా వున్నదని అయన చెప్పారు.

ఈ కొత్త పరికరాన్ని అమర్చడానికి ప్రస్తుత కాన్సర్ హాస్పిటల్ భవనాన్ని లక్షరూపాయల ఖర్చుతో "రీ మోడల్" చేయవలసి వుంటుంది. ప్రభుత్వం అందుకు అంగీకరించిందని శ్రీ రాజమల్లు పేర్కొన్నారు.

ఈ పరికరం ప్రయోజనం ఏమి టంటే, రేడియం కిరణాలు గ్యాస్ట్రియం చుట్టూవున్న టిమ్యూలకు బాగా లోపలకు చొచ్చుకొని వెళ్ళి, ప్రధాన భాగాలకు, పెద్దవని టిమ్యూలకు నష్టం కలుగకుండా కాన్సర్ వున్న టిష్యూలను నష్టం చేస్తాయి.

స్త్రీలకు సమాన హక్కులు

లోకసభలో శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ ప్రస్తావన

న్యూఢిల్లీ, ఆగస్టు 27— స్త్రీలకు చట్టపరమైన ఆస్తిహక్కులు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలోక్‌సభలో శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ నిన్న లోకసభలో మహిళల అంశంపై వాదిస్తూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

"మాకు ఇవ్వాల్సిన వాటాపేరకు మీరు హిందూ వారసత్వచట్టాన్ని తగినవిధంగా సవరించకపోతే అది మీ మంచి ఎలా తీసుకోవాలో ఏమి తెలుసు కుంటాము" అని అమె చెప్పారు. బొంబాయిలో ఘనంగా జరిగిన పోట్ల పండుగ పెద్దగుదిలకు, ఉత్కృష్టసేవ పనులు కొనియాడబడ్డ మహిళల సామూహిక ప్రదర్శనలు జరగడాన్ని పేర్కొన్నారు

శ్రీకు సమాన హక్కులు లభించే విధంగా ఇప్పటికయినా తాను సముముడి ఎక్కువ వ్యవహారాలకు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం శ్రీమతి లక్ష్మీకాంతమ్మకు హామీ ఇచ్చారు

రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్‌కు 2 కోట్లు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27— అయిదవ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్‌కు రెండు కోట్ల రూపాయలు కేటాయించారు. 1974-75 లో 60 లక్షల రూపాయలు ఇవ్వడానికి విస్తరణ పథకాన్ని కార్పొరేషన్ రూపొందించినట్టు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. అయితే కేంద్రం కొంత కారణంగా 1974లో కేవలం 20 లక్షలు మాత్రమే ఇంకుకు ప్రత్యేకించడం జరిగింది.

రాష్ట్రంలో అనేక వనరులున్న ప్రాంతాలను వెలికి తీయడంలో సలహాలు ఇచ్చే విధంగా "క్రిస్టోఫర్ సెర్" మరొక కార్పొరేషన్ నెలకొల్పింది.

వెండుకు రిజర్వు కన్సర్వేషన్ ప్రాసిక్యూట్ చేయాలని తాను భావిస్తున్నట్టు సెనేట్ వాటర్‌గేట్ కమిటీ ప్రధాన న్యాయవాది సాయిదాస్ నిన్న ఇక్కడ చెప్పారు.

క్రీడాభిరామం

ఇంగ్లండ్, పాకిస్తాన్ మధ్య మూడవ క్రికెట్ టెస్ట్

డ్రా అయ్యే సూచన

లండన్, ఆగస్టు 27— ఇక్కడి ఓవల్ స్టేడియంలో ఇంగ్లండ్, పాకిస్తాన్ జట్టు పోరాడుతున్న మూడవ అంతర్జాతీయ క్రికెట్ టెస్టుపోటీ "డ్రా" అయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. నిన్నటికి వర్షం రోజు ఇంగ్లండ్ జట్టు ఆట పరిస్థితి నిన్నటికి 438 పరుగులకు చేరి, ఆలౌట్ అవ్వకుండా గట్టిపడింది అంతకుముందు పాకిస్తాన్ జట్టు ఎనిమిదికి 600 పరుగులకు చేసి డిక్లేర్ చేసింది.

నిన్న ఉదయంనుంచి వర్షం కురవడం వల్ల మధ్యాహ్నంముందు ఆట ప్రారంభించారు. ఇంగ్లండ్ ఓపెనర్ బ్రియన్ అమిస్ 178 పరుగుల స్కోరుకు చేరుకున్నతర్వాత ఒక బ్యాటింగ్‌లో కొట్టబోగా అది అతని మెడకు తగిలి గాయమైంది. దాంతో అతను మధ్యలోనుంచి ఆటనిలిపి వెళ్ళిపోవలసి వచ్చింది.

అతనికి ఇంగ్లండ్‌జట్టు వాడుకు కెప్టెన్ నష్టానికి 305 పరుగుల స్కోరుతో వుంది. పాకిస్తాన్ తన 401 పరుగులు చేయ లేక వుండ.

అటుపిమ్మట ఫ్లైటర్ బ్యాటింగ్ ప్రారంభించి టాప్‌స్కోరర్‌గా కలిపి ఎనిమిదో పరావు పరుగుల వరకు వాక్ బౌలింగ్ ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కొంటూ గాయపడ్డారు. ఆ తర్వాత గిల్, ఇంకొకటి అలమ్ చేతిలో బౌల్డ్ అయ్యారు.

వికెట్ పరుగులు: 1-14 2-143 3-209 4-244 5-383 6-401

టెహరాన్ పోటీలకు ఇండియా జట్టు రాక

టెహరాన్, ఆగస్టు 27— వచ్చే నెల ఈ విషయం పెలడ్డింది.

జాతీయ శరీర సౌష్ఠవ పథకం

బొంబాయి, ఆగస్టు 27— ఈ ఏడాది జాతీయ శరీర సౌష్ఠవ పథకాన్ని 30 లక్షల మందికి అమలుపరుస్తారు. జాతీయ శరీర పౌష్ఠవ కార్యక్రమంపై కేంద్ర విద్య, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖలు సంయుక్తంగా అధ్యయనం నిర్వహిస్తూ నిన్న ఇక్కడి ఎర్రాటుచేసిన 14 వ అఖిల భారత గోష్ఠిలో ఈ విషయం వెలడ్డింది.

జకార్తాలో బాడ్మింటన్ పోటీలవాయిదా

జబల్‌పూర్, ఆగస్టు 27— అక్టోబరు 5, 6 తేదీలలో జకార్తాలో జరుగవలసిన రెండవ ఆసియా-యూరోప్ దేశాల బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు వాయిదా పడినట్టు ఆసియా బాడ్మింటన్ సమాఖ్య గౌరవ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. చడ్డా నిన్న విడుదలచేసిన ప్రకటనద్వారా తెలుస్తున్నది.

కొత్త తేదీలు తర్వాత ప్రకటిస్తారు.

విపణి వీధి

విశాఖపట్నం, ఆగస్టు 27—	
మినుములు క్వింటాల్	167.00
పెసలు	185.00
కందులు	260.00
ధనియాలు	337.50
శనగలు	250.00
" గుంటూరులో	245.00
కొబ్బరిమాన దబ్బ	197.00
వేరుశనగ నూనె	920.00
వేరుశనగ పప్పు (క్వింటాల్)	895.00
మర్వులనూనె (ఎడికిలో లు)	92.03
వెండి	
పది గ్రాములు	11.35
బొంబాయిలో తెడి	1,098.00
కలకత్తాలో తెడి	1,080.00
మద్రాసులో కిలో	1,125.00
" ఏడి గ్రాములు	11.35
వత్తి	
పామర్రులో ఎం. పి. యు. పి	325.00
మంచి	425.00
అదోనిలో "హెచ్.4"	536.29
"లక్ష్మి"	398.70
ముంగారి	412.20
అనంతపురంలో తెల్లవి	140.00
మిర్చి	
గుంటూరులో జి. 1	630.00
జి. 2	610.00
ఎర్రమిర్చి లాలు	160.00
" పిన్నం	130.00
చింతపండు	
హిందూపురంలో ఒకటవరకం	600.00
రెండవరకం	350.00
మూడవరకం	450.00
బెల్లం	
అనకాపల్లిలో ఒకటవరకం	210.00
రెండవరకం	199.00
మూడవరకం	186.00
తుని ఒకటవ రకం	145.00
" రెండవరకం	130.00
" మూడవరకం	110.00
" విశాఖపట్నంలో	855.00
" అమలాపురంలో	860.00
" మద్రాసులో	685.00
బంగారం	
మూసా తులం	500.00
పావరిన్	425.00
" ఇయిపది	514.00
" పావరిన్	425.00
మద్రాసులో పావరిన్	420.00
ధాన్యం	
నెంబరు	137.33
అక్కుపప్పు	117.33
కొబ్బరి కాయలు	
పెద్దకాయలు పెద్దవి	800.00
పిందుకాయలు	800.00
కొత్తకాయలు	680.00
పొగాకు	
ఉత్తరాది	650.00
బియ్యం	
నెంబరు	220.00
అక్కుపప్పు	188.00
జొన్నలు	
ఎర్రవి	165.00
మొక్కజొన్న	166.00
పప్పులు	
కందిపప్పు	320.00 330.00
శనగపప్పు	296.00
పెసరపప్పు	235.00 245.00
మినపప్పు	240.00
బాయిమినప పప్పు	244.00
పిడి (90 కిలోలు)	208.00
రవ్వ "	230.00 235.00
కుంకుళ్ళు	
ఒకటవరకం (క్వింటాలు)	230.00
చక్కెర	
మద్రాసులో	453.00

ఆకాశవాణి

గురువారం, ఆగస్టు 29

విజయవాడ

ఉ॥ 8.20 దొండపాటి లక్ష్మీనరసయ్య వాద్యసంగీతం. మ॥ 12.40 కార్మికులకార్యక్రమము. 1.20 చిత్రరంగగీతి. సా॥ 6.05 ప్రాంతీయవార్తలు. 6.30 జానపదగీతాలు 7.00 రసమాధురి. 7.15 పండితీయలు 7.45 యువవాణి. 8.00 ఉత్తమకథలు ఎరి. 9.30 కన్నాకుల్కం-సంస్కృత నాటిక. 10.00 సంగీతం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7.45 టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి మ॥ 1.10 చిత్రసీమ 1.25 వాడి పండు. 1.30 గ్రామలక్ష్మి. సా॥ 6.30 గ్రామసీమలు. 6.05 మాటామంతి. 7.15 ఇలు వాకిలి. 7.45 చిత్రసీమ 8.00 శ్రీ అరవిందుల కవిత-ప్రసంగం. 8.15 లలిత సంగీతం. 8.45 జానపదగేయాలు. 9.15 జాతీయ వాద్య కచేరి. 10.00 ఆకాశ్ మల్లికార్జున శర్మ: వయోలిన్.

హైదరాబాద్—బి

ఉ॥ 7.05 లలిత సంగీతం. 7.30 పిల్లగానే 8.10 చిత్రసీమ. 9.00 సుల్తాన్ఖాన్: సారంగి. మ॥ 1.45 వాద్యసంగీతం. 2.20 పిల్లగానే. 2.50 సుగమసంగీత్. సా॥ 5.30 కరాటకి సంగీత. 5.45 చిత్రసీమ. 6.40 ఆప్కీపసంద్. 7.05 హిందూస్థానీ సంగీతం. 7.20 పల్లెటూరు. 7.50 వార్తాహరం.

మద్రాసు—ఎ

ఉ॥ 6.35 సంగీతవాద్యం. 7.45 చిత్రగానం. 8.00 వి. రాజలక్ష్మి. 9.15 చిత్రగానం. మ॥ 12.02 కె. ఆర్. వసంత 1.00 చిత్రగానం. 1.30 ఎమ్. పిలకంటి అయ్యర్. 3.00 వెణువు సా॥ 5.10 ఎ. పద్మావతి: వీణ. 7.00 చిత్రగానం. 8.05 విమలా కృష్ణమూర్తి 9.15 సంస్కృత కార్యక్రమము-కవిసమ్మేళనం. 9.30 ఉపసంగీతయోగం. 10.00 ఎస్. రాజలక్ష్మి వీణ. 10.30 చిత్రగానం.

జంటనగరాలలో వ్యభిచార వాటికలు

హైదరాబాద్, ఆగస్టు 27— దేశంలోని పెద్ద నగరాలలో మాదిరిగానే జంటనగరాలలోకూడా వ్యభిచారులకు లైసెన్సులు ఇచ్చి, వ్యభిచార వాటికలను నెలకొల్పాలని తెలంగాణా డిప్రెస్డ్ పీపుల్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు శ్రీమతి ఇక్బాల్ బేగం మొన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆమె ఒక ప్రకటనలోనూ, నగర పోలీసులు గత వారం రోజులలో 50 మంది మహిళలను వలపన్నిపట్టుకుని కనీసం కనీస ఇవి విధానంగా హింసించినట్టు ఆరోపించారు. తమ సంఘం ప్రధాన కార్యదర్శి పతన్ ప్రధాన శ్రీకు సంబంధించి ఎదురుగా వున్నా వారు కల్పించబడుతున్నారు.

టెండరు నోటీసు

మేనేజరు, ప్రభుత్వ పాల సరఫరా పథకము, విశాఖపట్నం—10 వారిచే రూటు నెం. 1 పాల కేంద్రములనుండి డైరీ పార్లరులకు ఉదయము సాయంత్రము పాలు సరఫరాకు చేయుటకు సీలు చేయబడిన టెండర్లు ది. 9-9-74 సాయంత్రము 3.30 గంటలవరకు తీసికొనబడును.

టెండరు ఫారము, నియమాలు ఒక సెట్టు పై మేనేజరు వారి ఆఫీసు నుండి రు. 5.15 చొప్పున చెల్లించి ఆఫీసు పనిచేయు దినములలో ఆఫీసు పనిచేయు వేళలందు పొందవచ్చును.

టెండరు ది. 9-9-74 తేదీన సాయంత్రము గం॥ 3-30 కు టెండరుదారుల సమక్షమున తెరవబడును

టెండరు వేయుటకుగాని లేదా రద్దు చేయుటకుగాని దిగువ సంతకము చేసిన వారికి పూర్తి అధికారము కలదు.

(సం) ఎల్. లక్ష్మీపతిరాజు
మేనేజరు
పరిశీలిత పాల సరఫరా పథకము,
విశాఖపట్నం—10

తేది 17-8-74

టెండరు నోటీసు

మేనేజరు, పాల సరఫరా పథకము, విశాఖపట్నము—10 వారిచే డైరీడాక్ మండి టౌన్‌లోవున్న పేలు పాయింటు పాలు, ఉదయము, సాయంత్రము రేపాణా చేయుటకుగాను, సీలుచేయబడిన టెండర్లు నమూనా పారములు ది 10-9-74 సాయంత్రము 3.00 గంటల వరకు తీసికొనబడును.

టెండర్లు ది. 10-9-74 తేదీన సాయంత్రము 3-30 గంటలకు, హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును.

టెండరు ఫారము, నియమాలు సెట్ ఒక్కంటికి రూ 5-15 చొప్పున చెల్లించి ఆఫీసు పనిచేయు కాలములో, పనిచేయు దినములలో పొందవచ్చును.

టెండర్లు రద్దుచేయుటకుగాని, కలుపుచేయుటకుగాని ఏ కారణము తెలియ పరచకుండగనే ఈ దిగువ సంతకముచేసిన వారికి పూర్తి అధికారము కలదు.

(సం) ఎల్. లక్ష్మీపతిరాజు,
మేనేజరు
పరిశీలిత పాల సరఫరా పథకము,
విశాఖపట్నం—10

తేది 17-8-74

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

లోయర్ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

పొసిడింగ్స్ నెం. CE(C)/SE(W&P /E1A2/F2Bt/664/74
తేది 10-8-1974

లోయర్ సీలేరు హైడ్రోఎలక్ట్రిక్ స్కీము యొక్క దిగువ ఎక్విప్‌మెంటుకు సప్లయిచేసి, ఎరెక్ట్ చేయుటకు సీలువేసిన టెండర్లు మూవరిం టెండరింగ్ ఇంజనీర్, డిజైన్స్ & ప్లానింగ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు విద్యుత్ భవన్ హైదరాబాద్—500049 వారికి 1-10-1974 తేదీ మధ్యాహ్నం గం. 2.00 ల వరకు కోరబడుచున్నవి

క్రమ సంఖ్య	పని యొక్క పేరు	ఎర్నెస్ట్ డిపాజిట్	టెండర్ డాక్యుమెంట్ ఖరీదు	టెండరు కాలపరిమితి	టెండర్ తెరువు తేదీ	టెండర్ స్వీకరణకు చివరి తేదీ
(1)	డొంకరాయి వద్ద సాడిల్ డం ఎలక్ట్రికల్ హౌస్ యొక్క పెన్ స్టాక్‌కొరకు స్టీల్ లాగ్గింగ్ తయారు, సప్లయి మరియు ఎరెక్ట్ చేయుట (బ్లాక్స్ సైజు 6.194m × 2.258m × 8 యూనిట్లు) లిఫ్టింగ్ బీమ్ మరియు పెడెండ్ సేజ్ ఎంబెడెడ్ పార్ట్సుతో కలుపుకొని	రు. 72.00	రు. 6	1-10-1974	
(2)	టెల్ స్లూయిస్ కొరకు 3.556m × 5.080m సైజుకల ఎమ్బెడ్డ్ గేటు 1 No. తయారుచేయుట సప్లయి చేయుట ఎరెక్ట్ చేయుట లిఫ్టింగ్ బీమ్ మరియు పెడెడ్ సేజ్ ఎంబెడెడ్ పార్ట్సు కలుపుకొని					

C 408/LS 109/74

2. టెండర్లు 1-10-74 తేదీ మధ్యాహ్నం గం. 3.00 లకు అన్నిటికీ హాజరుఅయిన టెండరుదార్లు లేదా వారి అధికారయుత ఏజెంట్ సమక్షములో తెరవబడును.

3. టెండర్లు పెట్టదలచుకున్నవారు పైన తెలియపర్చబడిన టెండరు ఫారమును ఆఫీసరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు, విద్యుత్ భవన్, హైదరాబాద్—500049 వారి పేర డిమాండ్ డ్రాఫ్ రూపేణా చెల్లించి చీఫ్ ఇంజనీర్ (సివిల్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు, విద్యుత్ భవన్ హైదరాబాద్—500049 వారి కార్యాలయము నుండి 9-9-1974 నుంచి 26-9-1974 వరకు కార్యాలయము పనిచేయు అన్ని రోజులలో అవసరమైన టెండరు స్పెసిఫికేషను పొందవచ్చును.

4. టెండరు షెడ్యూళ్లు స్వయంగా లేదా వారి అధికారయుత ఏజెంట్ల ద్వారా పొందవచ్చును. దరఖాస్తుదారులు వారి దరఖాస్తులలో ప్రత్యేకంగా కోరబడే టెండరు షెడ్యూళ్లు పోస్టు ద్వారా పంపబడవు. పోస్టు ద్వారా పొందగోరేవారు ప్రతి టెండరు షెడ్యూళ్లకు విడుతోపాటుగా వెయ్యి ఒకటికి రు. 10/- లు అదనముగా చెల్లించాలి. పోస్టు ద్వారా పంపబడిన టెండరు షెడ్యూళ్లు చేరుటలో ఆలస్యము జరిగినా లేదా అసలు చేరకున్నా అంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఎట్టి బాధ్యత వహించదు.

5. టెండరు షెడ్యూళ్లు మరియు స్పెసిఫికేషన్లు ఖరీదు ఒకసారి చెల్లించబడిన తర్వాత ఎట్టి పరిస్థితులలో నూ వాపసు ఇవ్వబడదు.

6. ఎర్నెస్టు మని దిగువ విధంగా చెల్లించాలి.

1. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డులో రు. 25,000 (ఇరవై అయిదు వేల రూపాయలు మాత్రం) శాశ్వత పిక్సెడ్ డిపాజిట్ లేదా వారు గడ్డ మొత్తం రు. 1,00,000 (ఒక లక్ష రూపాయలు మాత్రం)కు తగ్గకుండ ఎలియోక్ట్ పిలువలో 1½% చెల్లించాలి ఈ మొత్తములో రు 10,000 (పదివేల రూపాయలు మాత్రమ్)లు డిమాండ్ డ్రాఫ్ రూపములో మరి, మిగిలిన సొమ్ము బ్యాంకి గ్యారంటీ రూపంలోనూ చెల్లించాలి.

2. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డులో రు. 25,000/- (ఇరవై అయిదు వేల రూపాయలు మాత్రం) శాశ్వతమైన పిక్సెడ్ డిపాజిట్ కలిగివున్నవారు గరిష్ట మొత్తము రు. 75,000 (డెబ్బది అయిదువేల రూప